# కరీంనగర్ వార్త

సోమవారం 12, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## వైభవంగా మల్లన్న జాతర



2లో...




# ఎన్నికలే..?

**టిబిజికెఎస్‌కు కలిసొచ్చిన కరోనా కాలం**

**కార్మిక ఎన్నికలకు సిద్ధంలేఖలోనే మెలిక**

**ఎన్నికలకు సిద్ధమంటూ లేఖలతో కాలయాపన**

**రామగిరి, డిసెంబర్12, ప్రభాతవార్త:** ఎప్పుడెప్పుడా అని నల్ల బంగారు (సింగరేణి) లోకం ఎదురు చూస్తున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు మారో నాలుగు నెలల వరకు లేనట్టేనని వీశ్వసనీయంగా తెలుస్తోంది. అయితే ఈ క్రమంలో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు మరో నాలుగు నెలలు ఎఫ్రిల్ వరకు కలగానే మిగులనున్నాయి.

2 లో..



## సిరిసిల్ల అర్బన్ బ్యాంకు డైరెక్టర్లకు

# కోర్టు లీగల్ నోటీసులు



2 లో..

**- సిఈవోపై డిసివోకు ఫిర్యాదులు - మరో అగ్రిగోల్డ్ కానుందా..?**

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రైవేట్ లిమిటెడ్.. బ్యాంకును సిరిసిల్ల ప్రజలు తమ బ్యాంకుగా భావిస్తారు. గత 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు జరిగి బ్యాంకు సేవలు అందిస్తుంది. ఈ బ్యాంకులో సుమారు 7000 మంది సభ్యులు ఉన్నారు. ప్రతినెల రెండవ బుధవారం డైరెక్టర్ల మీటింగ్ జరుగుతుంది. ఈ బ్యాంకుకు డైరెక్టర్లుగా 12 మంది ఉన్నారు. వీరిలో రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన ఒక డైరెక్టర్‌ను కావాలనే ఒక వ్యక్తి ద్వారా ఫిర్యాదు ఇప్పించి తొలగించారని ఆరోపణ ఉంది. ఇప్పుడు ఉన్న బ్యాంకు డైరెక్టర్లకు కోర్టు నుంచి ఒక వ్యక్తి లీగల్ నోటీసులు పంపించాడని తెలిసింది. బ్యాంకులో జరుగుతున్న లావాదేవీల గురించి ఫిక్స్ డిపాజిట్ల గూర్చి అకౌంట్ హోల్డర్లకు, డైరెక్టర్లకు వివరాలు చెప్పడం లేదని డైరెక్టర్లు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

## పేదలకు అండగా

# సర్కారు వైద్యం



16లో...

**- ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పేద ప్రజలకు అండగా సర్కారు వైద్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న రోగుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది.

## కరీంనగర్ నియోజకవర్గం వేగంగా

# అభివృద్ధి చెందుతుంది

**- మట్టి రోడ్లు కనిపించకుండా చేస్తాం**

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని మీసేవ కార్యాలయంలో మంత్రి ప్రెస్‌మీట్ నిర్వహించారు.

2లో...



# ఎన్నికలలే..?

మొదటి పేజీ తరువాయి...

**టిబిజికెఎస్‌కు కలిసొచ్చిన కరోనా కాలం:** కేంద్ర రాష్ట్రాలకు తలమానికంగా ఉన్న అతిపెద్ద ప్రభుత్వం రంగ సంస్థ సింగరేణి సంస్థ ఎన్నో త్యాగాలకు ప్రతీకగా, గొప్ప చరిత్రకు కేంద్రగా నిలుస్తోంది ఇంతటి చరిత్ర గల ఈ ప్రభుత్వ రంగ సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు కలే అని, ఎన్నికల జాప్యంతో అనేక అనుమానాలు సింగరేణి లోకంనుంచి వ్యక్తమౌతున్నాయి. గతంలో ఎన్నికలు జరిగిన సమయంలో ఎన్నికల షెడ్యూల్‌లో కాలపరిమితిని పూర్తి చేయ్యకుండా వివిధ కార్మిక నాయకులు వారివారి గెలుపు ధీమాతో ఎన్నికలు నిర్వహించాలని సంతకాలు పెట్టగా, ఈ క్రమంలో ఎన్నికల అధికారులు కేంద్ర కార్మిక శాఖ నుంచి ఆదేశాలు వచ్చాక కాలపరిమితిని నిర్ణయిస్తామని ఎన్నికలను నిర్వహించారు. అనంతరం 2017అక్టోబర్‌లో జరిగిన ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా టిబిజికెఎస్ గెలిచింది. అయితే అనంతరం కేంద్రం 1998లో రేండేళ్ల కాలపరిమితిని అమలు చేయాలని కాలపరిమతిని కుదించి ఆదేశాలు కేంద్ర కార్మిక శాఖ జారీ చేసింది. దీంతో కంగుతిన్న గెలిచిన సంఘం టిబిజికెఎస్ గెలుపు గుర్తింపు పత్రంను తీసుకోకుండా ఆరు నెలల కాలంపాటు న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ క్రమంలో జరిగిన పరిణామాలతో అదే విధంగా గెలిచిన సంఘంగా కార్మికుల తరుపున సంస్థతో మాట్లాడాల్సిన బాధ్యత తమపై ఉన్నదని ఈ క్రమంలో ధృవీకరణ పత్రం తీసుకోకుండా ఉండటం వల్ల అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలు అమలులో జాప్యం జరగడంతో పాటు కార్మిక హక్కులు ముందుకు సాగకుండా ఉంటాయనే కార్మిక సంక్షేమంకు ప్రాధాన్య ఇవ్వడంలో భాగంగా గెలుపుకు సంబంధించిన ధృవీకరణ పత్రంను 2018ఏప్రిల్‌లో తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా రేండేళ్ల కాలపరిమితి కుందింపుపై న్యాయస్థానాలల్లో యాథా విధిగా నాలుగేళ్ల కాలపరిమితి కొరకు పోరాడుతామని అప్పట్లోనే గెలిచిన సంఘం ముఖ్య నాయకులు అన్నారు. దానికి కొరకు పోరాడిలో లేదో జగమెరుగు సత్యం పక్కనపెడితే. అనంతరం ప్రపంచ వ్యప్తంగా ప్రాణాతకర కరోణ వైరస్ ప్రభావంతో ఎన్నికల వైపు ఎవ్వరు చూడలేదు. దీంతో గెలిచిన సంఘం టీబీజీకేఎస్‌కు కలిసొచ్చిందని కార్మికలోకం మెరుగు సత్యం.

**కార్మిక ఎన్నికలకు సిద్ధంలేఖలోనే మెలిక:** సింగరేణి సంస్థకు కీలకం ఈ నాలుగు నెలలు ఈ కాలంలోనే సింగరేణి యాజమాన్యం ఆర్థిక సంవత్సరంకు కేటాయించుకున్నా బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంను సాధించాల్సి అవకృత సింగరేణిలోని ప్రతి కార్మికునిపై, ఆదిశగా ప్రణాళికలు చేయ్యాల్సిన బాధ్యత సంస్థపై ఉందని భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.. గడిచిన తొమ్మిది నెలల్లో చేసిన ఉత్పత్తి కన్న ఈ నాలుగు నెలల్లో చేసే ఉత్పత్తి సంస్థ మనగడకు అతి ముఖ్యం యజమాన్యం ఆలోచనలో ఉన్నట్లు వినపడుతోంది. ఎందుకంటే ఈ ఆర్థిక సంవత్సరంలోని తొమ్మది నెలల కాలంలోనే కాదు, గత ఆర్థిక సంవత్సరాల్లో ఎన్నడు నమోదు కానీ వర్షాపాతం ఈ ఆర్థిక సంవత్సరంలో నమోదైంది. అంతే కాదు గత ఆర్థిక సంవత్సరంలో గడిచిన తొమ్మిది నెలలు, ఈ ఆర్థిక సంవత్సరంలో గడిచిన తొమ్మిది నెలల బొగ్గు ఉత్పత్తిని పోల్చుకుంటే ఈ ఉత్పత్తి అంతంత మాత్రమేనని తెలుస్తోంది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణ సంస్థ నిర్ధేశించుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టమైందని సంస్థ భావిస్తోందని సమాచారం. అంతే కాదు దీంతో కార్మికులు అనేక విధాలుగా నష్టపోతారని, ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు ముందుకెళ్తే జరిగెదెందో.? ఎన్నికలను ప్రసుత్తం జరిపించకుండా తాత్కాలింగా వాయిదా వేస్తే వచ్చే లాభామేంటో.? బేరుజూ చేయాలనే ఎన్నికలకు సిద్ధంలేఖలోనే (అంతర్గత) మెలిక అని కార్మిక, కార్మిక సంఘాల్లోని ఎన్నికల విశ్లేషకుల్లోంచి తెలుస్తోంది.

**ఎన్నికలకు సిద్ధమంటూ లేఖలతో కాలయాపనా..:** 2017, అక్టోబర్ 5న జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ గెలిచింది. అయితే కేంద్ర కార్మిక శాఖ ఇచ్చిన కుందింపును లెక్కలోకి తీసుకోని మాత్రమే ఎన్నిలను నిర్వహించాలని, అదే విధంగా కాలపరిమితి ముగిసిన క్రమంలో అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదాను అన్ని సమావేశాల్లో కల్పించాలని సంస్థలోని మిగిలి సంఘాలు ముక్తకరంతో సంవత్సర కాలంపైగా డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అదే విధంగా పలువురు నాయకులు కోర్టు మెట్టెలెక్కడం జరిగింది. అయినప్పటికి సింగరేణి యాజమాన్యం ఎన్నికలపై పూర్తి స్థాయిలో తేల్చాతూ మాట్లాడక పోవడంతో పాటు స్థానిక కేంద్రా కార్మిక శాఖ అధికారులు కూడా ఎన్నికలు జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇటీవలే ఉత్తర్వులు, నాటకీయా పరిణామాల మధ్య ఎన్నికలకు మేము సిద్ధమంటే మేము సిద్ధంమని సింగరేణి యజమాన్యం ప్రత్యుత్తర్వులు పంపించింది. అయితే సింగరేణిలో కార్మిక ఎన్నికలు నిర్వహించడంకు సిద్ధమని ప్రభుత్వంకు లేఖ రాశామని ప్రభుత్వ స్పందనకు చూస్తున్నామని సింగరేణి యజమాన్యం లేఖలో పేర్కోన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ తంతు గత కొన్ని రోజులుగా జరుగుతునే ఉంది. దీంతో కార్మికుల్లోంచి ఎన్నికలకు సిద్ధమంటూ వెలువడే లేఖలు కేవలం కాలయాపనకేనని కార్మిక వర్గంలోంచి వినిపిస్తోంది. ఏది ఏమైనా ఎప్పుడెప్పుడా అని నల్ల బంగారు (సింగరేణి) లోకం ఎదురు చూస్తున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు మరో పది, పదిహేను రోజుల్లో పై విధంగా తెరపడనున్నదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

# పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

## - గోదావరిఖనిలో పార్టీ శ్రేణుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నియమితులయ్యారు. నూతన తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో భాగంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాప్ చైర్మన్ మక్కాన్‌సిర్ రాజ్‌ఠాకూర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి యుగేంధర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో నాయకులు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, గాదం విజయానంద్, గట్ల రమేష్, ఎండి.ముస్తాఫా, రవి యాదవ్, బొమ్మక రాజేష్, నజీముద్దీన్, గడ్డం శేకర్, దాసరి విజయ్ కుమార్, కొప్పుల శంకర్, దూళికట్ట సతీష్, నజీమ్, గాజుల కిరణ్, కన్నూరి సది, పోలు భాస్కర్ రావు, బైరిమల్ల దుర్గ, యాదవ వెంకట రమణ, అనుమ సత్యనారాయణ, పంజా శ్రీనివాస్, అనుమ సత్యనారాయణ, పీక అరుణ్ కుమార్, జక్కుల రాజేందర్, కబీర్, గట్టు విజయ్ గౌడ్, మాటేటి సతీష్, కిరణ్, శ్రవణ్ తదితరులున్నారు. అదేవిధంగా ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థాయి సాయి సేవా సమితిలో ఆదివారం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ మైనారిటీ నాయకులు ఎండి.ఆసిఫ్ పాషా, జిల్లా బిసి కన్వీనర్ మురళీక్రిష్ణ గౌడ్, రామగుండం నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముచ్చకుర్తి రమేష్, ఉప్పుల సురేష్, నవీన్, సాగర్, అనిల్ తదితరులున్నారు.

# సిరిసిల్ల అర్బన్ బ్యాంకు డైరెక్టర్లకు కోర్టు లీగల్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

బ్యాంకు పాత బిల్డింగు స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేశారు. కోఆప్షన్ మెంబర్‌గా సిరిసిల్లలో వ్యక్తులు లేరని కరీంనగర్ నుంచి తీసుకువచ్చి నియమించడం వెనుక ఆంతర్యం ఏమిటి....? అదే వ్యక్తి మేనేజర్‌గా ప్రమోషన్ ఇచ్చారు. 15 రోజుల తర్వాత సిఈవోగా మళ్లీ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇతనికి సీఈవోగా పదవి ఇవ్వడం వెనుక ఎవరికి ప్రయోజనం జరిగింది...? జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న సీఈవోపై మూడుసార్లు కొంతమంది డైరెక్టర్లు జిల్లా కోపరేటీవ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకుంటలేరని సభ్యులు వాపోతున్నారు. ఇంకో వ్యక్తి కూడా కరీంనగర్ వాసినే కోఆప్షన్ మెంబర్‌గా నియమించారు. ఇతనే బ్యాంకుకు చెందిన ఆడిట్‌లు చూస్తున్నారని సమాచారం. ఒక వ్యక్తి కోఆప్షన్ మెంబర్‌గా ఉంటూ బ్యాంకు లావాదేవీల లెక్కలు చూడవచ్చా అనేది బేతాళ ప్రశ్న....దీంతో ఎవరికి లాభం చేకూరుతుంది. గతంలో బ్యాంకు ఆడిట్‌లు చేసిన నిరంజన్‌చారి అనే వ్యక్తికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తొలగించారని సభ్యులు ఆరోపిస్తున్నారు. నూతన సీఈవో కోసం మూడుసార్లు పేపర్ ప్రకటన ఇచ్చారు. ఇచ్చిన ప్రతిసారి నిరుద్యోగ యువతీ, యువకులు బ్యాంకులో తమ సర్టిఫికెట్లను సమర్పించారు. అయినా వారికి నిరాశే ఎదురయింది. జిల్లా కోపరేటీవ్ అధికారికి నిరుద్యోగులు పేపర్ ప్రకటన ఎందుకు ఇచ్చారు అని చెప్పి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. సిరిసిల్ల బ్యాంకుకు అర్హులైన యువకులు అభ్యర్థులు ఉండగా రిటైర్డ్ అయిన కరీంనగర్ వాసి సిఈవోను ఎందుకు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా బ్యాంకుకు అర్హులైన సిరిసిల్లకు చెందిన యువకులను నియమించాలి. సభ్యులు ప్రతి మీటింగ్‌లో చైర్మన్‌ను అడుగున్నారు. అతని జీతము 58000వేలు పోను మిగతా అలవెన్స్‌లు ఇస్తున్నారు. మీటింగ్‌లో ఎలాంటి తీర్మానం లేకుండానే జీతం అంత ఎందుకు ఇస్తున్నారని డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. గతంలో పనిచేసిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి సుమారు రూ.25 వేలే జీతం ఇచ్చినట్లు సమాచారం. బ్యాంకు సభ్యులకు డివిడెండ్ 5 నుండి కొందరికి 10 సంవత్సరాల నుండి జమ చేస్తలేరని తెలుస్తుంది. కరోనా సమయంలో నెలరోజులలో డ్యూటీ చేయకున్నా పూర్తి జీతం తీసుకున్నట్లు సమాచారం. ఖాతాదారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని, ఖాతాదారులు ఇతర బ్యాంకులకు ఖాతాలు బదిలీ అయినట్టు బ్యాంకు డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. కొద్ది నెలల క్రితం చైర్మన్ పైన డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. అప్పటి నుండి డైరెక్టర్లకు చైర్మన్‌కు పడడం లేదని తెలుస్తుంది. బ్యాంకుకు డైరెక్టర్లు వచ్చిన కనీసం మర్యాద కూడా సిఈవో ఇస్తలేరని సభ్యులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. బ్యాంకు డైరెక్టర్లకు లీగల్ నోటీసులు పంపిన వ్యక్తి బ్యాంకులో సభ్యుడే. బ్యాంకులో జరుగుతున్న లావాదేవీలపై సమాచారం అడిగిన సిఈవో, చైర్మన్ ఉద్దేశ్యపూర్వకంగానే సమాచారం ఇస్తలేడని అంటున్నాడు. సమాచారం ఇవ్వము నీకు నచ్చింది ఏం చేసుకుంటావో చేసుకో అని అంటున్నారని ఫిర్యాదు చేసిన వ్యక్తి తెలిపాడు. బ్యాంకులో జరుగుతున్న లావాదేవీలపై అవకతవకల గురించి ఈ బ్యాంకుపై ఆర్బిఐ హైదరాబాదులో ఉన్న అధికారులకు కూడా ఫిర్యాదు చేశానని తెలిపాడు. సిరిసిల్ల కోపరేటీవ్ అర్బన్ బ్యాంకును కాపాడాలని మరో అగ్రిగోల్డ్ కాకుండా ఎన్నికైన డైరెక్టర్లు, చైర్మన్ పారదర్శకంగా వ్యవహరించి బ్యాంకును లాభాల బాట దిశగా తీసుకెళ్లాలని సభ్యులు, సిరిసిల్ల ప్రజలు కోరుతున్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ సదాశివ రావు తల్లి భాగ్యమ్మ గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుంది

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో 85 శాతం పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి రోడ్లు నిర్మించామని తెలిపారు. మిగిలిన రోడ్ల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రోడ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం 75 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. వీటితో కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాలకు సంబంధించిన 6 కొత్త రోడ్లు,వరదల కారణంగా దెబ్బతిన్న 10 రోడ్లను, 59 కోట్ల 30 లక్షలతో నిర్మిస్తామన్నారు.14 కోట్ల 78 లక్షలతో 8 ఆర్‌అండ్‌బి రోడ్లను రెన్యూవల్ చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పనులను డిసెంబర్‌లో ప్రారంభించి, మార్చి 31లోపు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.కరీంనగర్ పట్టణంలో డ్యామేజ్ అయిన రోడ్లకు సంబంధించి, ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు స్పష్టం చేశారు.ప్రెస్‌మీట్‌లో నగర మేయర్ సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపాల్ చైర్మన్ రుద్రరాజు,ఎంపిపిలు పిల్లి శ్రీలత,తిప్పర్తి లక్ష్మయ్య,ఫాక్స్ చైర్మన్ శ్యాం సుందర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు,మాజీ ఎంపిపి వాసర రమేష్,కోఆప్షన్ సభ్యుడు సాబిర్ పాషా పాల్గొన్నారు.

# వైభవంగా మల్లన్న జాతర

మొదటి పేజీ తరువాయి...



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** మండలంలోని వర్ష కొండ గ్రామంలోని పురాతన ఆలయంలో శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామితో మెడలమ్మ కేతమ్మల వివాహం రంగవైభవంగా వేదపండితులు వేదమంత్రోచ్చరణాల మధ్య జరిపించారు. మల్లన్న స్వామికి ఆదివారం రాత్రి ప్రత్యేక ఉపవాస దీక్షలతో, బోనాలతో స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల, తుకారాం, ఎంపిటిసి పవన్‌కళ్యాణ్, వెంకట్, ఆలయ కమిటి సభ్యులు, కురుమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పాత గొడవలతో దొంగన్న ఇంటిపై దాడి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో ఈనెల 10వ తేది శనివారం రోజున సుమారు రాత్రి 8 గంటల ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన రెవెల్ల స్వామి ,రేవెల్ల రాజ లింగం,రెవెల్ల జలేంధర్,రేవెల్ల రాములు అనువారు పాత గొడవలు మనసులో పెట్టుకొని,సింగారపు దొంగన్న ఇంటి వద్దకు వచ్చి,దొంగన్నను అతని కుటుంబ సభ్యులను చంపాలనే ఉద్దేశ్యంతోనే కట్టెలు తీసుకొని దొంగన్నను,అతని కొడుకు మహేష్,భార్య లక్ష్మి,కూతురు మమత,కోడలు ప్రానీశలను కొట్టగా వారికి బలమైన గాయాలు అయినాయని దొంగన్న కొడుకు మహేష్ ఫిర్యాదు మేరకు అదే రోజు శనివారం రాత్రి 11 గంటలకు కేసు నమోదు చేశారు.రోజున అట్టి గొడవకు కారణమైన రెవెల్ల రాజలింగం,రెవెల్ల జలేంధర్,రేవెల్ల రాములు,అను వారిని ఆదివారం అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచామని గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి తెలిపారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు గ్రామాల వారీగా సిబ్బందికి దత్తత

**- విద్యుత్ ఆదా, భద్రతపై ప్రత్యేక దృష్టి**
**- విద్యుత్ వినియోగంపై రైతులకు, ప్రజలకు అవగాహన**
**- జగిత్యాల విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ**

మల్యాల, ప్రభాత వార్త:

వినియోగదారులకు పూర్తిస్థాయిలో మెరుగైన విద్యుత్ అందించడంతో పాటు విద్యుత్ సమస్యలను అధిగమించి ఆదా చేయడం, భద్రత లక్ష్యంగా సేవలందించేందుకు గాను సిబ్బందికి గ్రామాలను దత్తత బాధ్యత అప్పగిస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన పలు విద్యుత్ ఉప కేంద్రాలను పరిశీలించిన అనంతరం ప్రభాత వార్తతో మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల విద్యుత్ వినియోగదారులకు పూర్తి భద్రతతో కలిగిన నాణ్యత గల విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ ఆదాపై అవగాహన కల్పిం చేందుకు జగిత్యాల జిల్లా కలెక్టర్ జి. రవి సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు పంపుసెట్లుకు ఆటో స్టాటర్లను అమర్చ వద్దని, ప్రమాదాల నివారణకు కాలి పోకుండా ఎర్తింగ్ ఏర్పాటు చేయాలని, కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల ఒల్టేజ్ సామర్థ్యం పెరిగి పంపుసెట్లు నీటి ఉధృతి పెరుగుతుందని, తద్వారా సంబంధిత ట్రాన్స్ ఫార్మర్ పనితీరు మెరుగు పడు తుందన్నారు.



అంతేకాకుండా పంట పొలాలలో ప్రమాదకర వైర్లు, స్తంభాలను వెంటనే గుర్తించి సత్వర చర్యలు తీసుకొనుటకు విద్యుత్ ఏఈ ఆధ్వర్యంలో ఇబ్బందికి గ్రామాల వారిగా దత్తత బాధ్యత అప్పగిస్తున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ ప్రమాదాల బారి పడకుండా భద్రత సూచనలు పాటించి, విద్యుత్‌ను పొదుపుగా వాడి ఆదా చేయాలని ప్రచార కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అధికారులకు, సిబ్బందికి దత్తత గ్రామాలను కేటాయించామని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల 15 తేదిల్లో గానే విద్యుత్ బిల్లు వినియోగదారుల చేతిలో ఉండాలని ఆదేశించడం జరిగిందన్నారు. దీని ద్వారా బిల్లుల వసూలుతో పాటు బిల్లు వ్యత్యాసాలపై సమస్యలు తొలగి పోతాయన్నారు. బిల్లులను ఆన్‌లైన్, పేటిఎం ద్వారా కూడా స్వీకరిస్తున్నట్లు అదే విధంగా బకాయిల లక్ష్యం సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ మేరకు వినియోగదారులతో తమ సిబ్బంది అవగాహన కార్యక్ర మాలు సమస్యల పరి ష్కారం కై రైతులతో కలిసి సమీ క్షించేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 116 విద్యుత్ ఉప కేంద్రాలలో మెరుగైన సరఫరాకై కెపాసిట్ బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రంలో విద్యుత్ సంబంధించిన పనులు, సమస్యలను దరిదాపు పూర్తిచేశామని, ఎక్కడ విద్యుత్ ప్రమాదం జరగకుండా విద్యుత్ఆదా చేసేందుకు సబ్ స్టేషన్‌లో బ్రేక్ డౌన్స్ కలగకుండా స్వయంగా పర్యవేక్షించి నిర్వహణపై సిబ్బందికి తగు సూచనలను అందజేస్తున్నామని కూడా ఆయన వెల్లడించారు.

## అక్రమంగా తరలిస్తున్న మానేరు ఇసుక..!

**- పట్టించుకోని అధికారులు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని గోపాల్‌పూర్ మానేరు నదినుండి అక్రమంగా ఇసుకలను తరలిస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదు. ఆదివారం వచ్చిందంటే చాలు ట్రాక్టర్ యజమానులు యదేచ్ఛగా మానేరును ఇసుకను తరలిసు_న్నారు. ఇసుక తరలింపు విషయం తెలిసినను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అక్రమార్కులు ఇసుకలను అడ్డగోలుగా రవాణా చేస్తూ సోమ్ముచేసుకుంటున్నారు. ఆదివారం పగలు రాత్రి తేడా లేకుండా ఇసుకను తరలించగా మిగితా రోజుల్లో రాత్రి సమయంలో యధేచ్ఛగా రవాణా చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అక్రమార్కులపైన తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా

**-ఏడుగురికి గాయాలు**

**-ఒకరికి తీవ్రగాయలు**

కోనరావుపేట,ప్రభాతవార్త



అడ్డువచ్చిన కుక్కను తప్పించబోయిన ఆటో ప్రమాదవశాత్తు బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఏడుగురికి గాయాలు కాగా,ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.ఆదివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని రాంనగర్ ప్రాంతంలో ఆటో బోల్తా కొట్టడంతో ఏడుగురికి గాయాలయ్యాయి. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన ప్రయాణికులు స్థానిక ఆటోలో సిరిసిల్ల నుంచి కోనరావుపేటకు వెళ్లుతుండగా, ధర్మారం గ్రామశివారులోని రాంనగర్‌కు ఆటో రాగానే ఆకస్మాతుగా అడ్డువచ్చిన కుక్కను తప్పించబోయిన ఆటో బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో అందులో ఉన్న ప్రయాణికులకు ఏడుగురికి గాయాలు కాగా, అందులో నవీన్ అనే వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో సిరిసిల్లకు తరించి, వైద్య సేవలందిస్తున్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

చొప్పదండి ప్రభాతవార్త:



నూతనంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి భారత రాజ్యంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని అఖిల భారత ఎస్.సి.,ఎస్.టి. సంఘాల సమాఖ్య రాష్ట్ర కో కన్వీనర్ కట్టెకోల శ్రీనివాస్ రావు అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని అయన మన దేశానికి అందించిన సేవలను గుర్తించి పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ భవనంగా పేరు పెట్టాలని అన్నారు. ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ తదితరులను సంఘం ఆద్వర్యంలో కలిసామని అంబేద్కర్ పేరు పెట్టాలని వారు కోరినట్లు తెలిపారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనేలక్ష్యంతో సంఘాల ఆద్వర్యంలో అక్టోబర్ మాసంలో చలో డిల్లీ పాదయాత్ర చేపడుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ పేరు పెట్టాలని అన్నారు. లేకుంటే అందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జవ్వాజి సురేష్, బత్తుల భూమయ్య, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు 'ఆది'కి ఘన సన్మానం

కోనరావుపేట,ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనా ఆది శ్రీనివాస్‌ను కోనరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆది శ్రీనివాస్ నివాసంకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతో పాటు శ్రేణులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీని మరింతా బలోపేతం చేయడానికి పాటుపడతమన్నారు. నూతన నాయకత్వ ఉత్సహంతో నాయకులు, కార్యకర్తలు పని చేస్తారని ఆయన అన్నారు. ఆయన వెంట నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, గోపాల్,తాళ్లపల్లి ప్రభాకర్,ఎల్లయ్య,సదానందం, బండసత్తయ్యలు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## మంథనిలో ఘనంగా రామదాసు కీర్తనల ఆలాపనలు

మంథని - ప్రభాతవార్త



శ్రీభద్రాచల రామచంద్రస్వామి ధర్మప్రచారం నిమిత్తంం మంథని పట్టణంలోని మహాగణపతి ఆలయంలో ఆదివారం సాయంత్రం శ్రీరామ పునర్వాసు రాగ నీరాజనం కార్యకమాన్ని ఘనంగా నిర్వహించారు. గట్టు మాధవితో పాటు ఆమె శిష్యబృందం సంగీత విభావరి నిర్వహించి శ్రీరామదాసు కీర్తనలను ఆలపించారు. ఈ సందర్భంగా భద్రాచల రామదాసు విరచిత నవరత్న కీర్తనల గోష్టి గానం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతినెల శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్ష త్రం రోజున పట్టణంలోని ఏదైన ఒక దేవాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకురాలు గట్టు మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగీత విద్యార్థులు పెండ్యాల శ్రీనిధి, అవధానుల విజ్ఞత, యజ్ఞంభట్ల శ్రీముఖి, పాపిట్ల వర్షిణి, చిలప్పగారి అధితి, జివిఎల్ఎన్ రావు, తబలిస్టు దామరంపల్లి సంతోష్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామడుగు ప్రభాతవార్త:

25 ఏళ్ల తర్వాత బాల్యమిత్రులు ఒక చోట కలుసుకోవడం చప్పుకోలేని



మదురానుభవం, ఇందుకు వెదికైంది. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 1996-97 ఏడవ తరగతి చదివిన విద్యార్థులు సిల్వర్ జూబ్లి పేరిట ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ ఉప్పులశ్రీనివాస్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, నాటి టీచర్స్ దొంత మోహన్, వీర్ల రామచందర్‌రావు, చాట్ల ఆనందం, చామనపల్లి రమేష్, అల్లునూరి సోమయ్య, తోట రవికి పూర్వ విద్యార్థులు సన్మానం చేశారు. గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ సరస్వతి హైస్కూల్ క్రమ శిక్షణకు మారుపేరని, కనుకనే పూర్వ విద్యార్థులందరూ ఉన్నత పదవుల్లో ఉన్నారని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తిగుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ స్కూల్ గురించి ఎంతో గొప్పగా వారి పూర్వ అనుభవాలను గుర్తు చేసుకున్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్న పెద్దపల్లి బిజెపి నాయకులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఆదివారం మేడిపల్లి నుంచి జగిత్యాల వరకు చేపట్టిన ఈ యాత్రలో పెద్దపల్లి నియోజక వర్గ బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో కట్కూరి సత్యనారాయణ రెడ్డి, వునుకొండ శ్రీధర్, మొలుగూరి రాజవీరు, వునుకొండ భూమయ్య, మోరే మనోహర్, ఐద తిరుపతి, కాల్వల శ్రీనివాస్, పడాల శ్రీధర్ గౌడ్, పల్లె తిరుపతి, ఆకుల లక్ష్మణ్, అప్పని సురేష్ తదితరులున్నారు.

# మహానీయుల చరిత్ర తెలుసుకుంటూనే మనం బాగుపడుతాం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



నేటితరం యువతీ, యువకులు మహానీయుల చరిత్రను తెలుసుకుంటనే మన జీవితాలు బాగుపడుతాయని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంల పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహిళా చైతన్య సదస్సులో ఆమె ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్‌వారి చేతిలో అనేక రకాలుగా ఇబ్బ ందులు పడ్డామని తరువాత బ్రాహ్మణాదిపత్య పాలనలో బానిసత్వాన్ని పెంచిపోషించారన్నారు. మంథని ప్రాంతంలో ఒకే కుటుంబం అనేక సంవత్సరాలుగా పరిపాలన చేయటంతో మనబతుకులను శాసించే స్థాయిలో ఉండటంతో మనలో చైతన్యం లేకుండా పోయిందన్నారు. ఆనాడు సావిత్రిబాయి పూలే చూపి మార్గంలో ప్రతి ఒక్క మహిళ చదువుకోవాలని మహిళలు చదువుకున్నప్పుడే మన బతుకులు బాగు పడుతా యన్నారు. తమ కుటుంబం నాటి నుండి నేటివరకు ప్రజల కోసమే పని చేస్తు నా న్నమని తమకు ఏలాంటి ఆర్భా టాలు ఆశలు లేవన్నారు. మంథని ప్రజల కోసమే తమ జీవితాలు ఉనా న్నయన్నారు. మహా నీయుల స్పూర్తితోనే తాము సేవా కార్యాక్రమాలు చేస్తున్నామన్నారు. అందరు మహానీయుల చరిత్రను తెలుసుకుని రాబోయే రోజుల్లో మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మహిళా నాయ కురాళ్లు మబ్బు ఓదెమ్మ, గీతాబాయి, బుద్దార్థి రాణితో పాటు పలువురు పాల్గొన్నారు.




## మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

**- మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసిన గత పాలకులు - జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

*మంథని - ప్రభాతవార్త*



మైనార్టీలను కేవలం ఓటుబ్యాంకు గానే చూసిన కాంగ్రెస్ నాయులు వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని జడ్ీ ్ప చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మంథని పట్ ్ట ణంలోని రాజగృహాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీనాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్బంగా వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశారని వారి కనీస అవసరాలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమమే ప్రధాన ఏజెండాగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషిచేస్తున్నాడని ఆయన అన్నారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పుట్టని వారికి అధికారాన్ని అప్పగించటంతో అనేక అనర్ధాలు వస్తున్నాయని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేకమంది బిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన అనా న్నరు. దేశంలో తిరుగులేని పార్ ్టగా బిఆర్ఎస్ ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీనుండి బిఆర్ఎస్‌లో నజర్‌తో పాటు 30మంది కార్యకర్తలు చేరారు.

## 2 గోల్డ్ మెడల్‌లు పొందిన రాజారం విద్యార్థి వసంత

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండలం రాజారాం గ్రామానికి చెందిన ముద్దం వసంత బాసర త్రిబుల్ ఐటిలో 2013 - 19 విద్యా సంవత్సరంలో సీఈసీ విభాగంలో బ్రాంచ్ టాపర్‌గా, యూనివర్సిటీ టాపర్‌గా ఎంపిక కావడంతో హైదరాబాద్‌లో ఈ మేరకు వసంతకు మంత్రులు కేటిఆర్, సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా రెండు బంగారు పతకాలను అందుకున్నారు. తమ గ్రామానికి చెందిన వసంత మంత్రులు చేతుల మీద గోల్డ్ మెడల్ పొందడం పట్ల రాజారం గ్రామ సర్పంచ్ ఎడపల్లి సుగుణ, టిఆర్ఎస్ నాయకులు ఎడపల్లి అశోక్ హర్షం వ్యక్తం చేశారు.

## బల్మూరి వివాహానికి హాజరైన మండల కాంగ్రెస్ నేతలు

*వీణవంక, ప్రభాత వార్త:*



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ వివాహం ఆదివారం హైదరాబాద్‌లో జరగగా వీణవంక మండలం నుండి పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్, సీనియర్ నేతలు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, సుకాసి యాదగిరి, అనిల్ రెడ్డితో పాటు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ముఖ్యమంత్రి విమర్శిస్తే సహించబోం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*



ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శనివారం అయిలాపూర్ గ్రామంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలను విమర్శిస్తే సహించబోమని టీఆర్ఎస్ పిడుగు సందయ్య అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమె ్మల్సీ కవితలు, కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు ఎంతగానో కృషి చేస్తున్నారని, వారిపై అర్ధరహిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అయిలాపూర్ గ్రామాన్ని మండలం చేస్తామని చెప్పడం ఎంటని, బీజేపీ తెలంగాణలో ఎన్నటికీ అధికారంలోకి రాదన్నారు. బీజేపీ అధ్యక్షులు కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని, అభివృద్ధిపై పట్టి లేదన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ ్యక్షుడు బండి సురేష్, ఎంపీటీసీ గంగాధర్, నగునూరి గంగాధర్, వెంకటస్మామి, రాజనర్స య్య, వికాస్, అనీల్, రణదీర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ దేవుడెరుగు, శవాలను కూడా తీసుకురాలేని అసమర్థుడు కేసీఆర్

**గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ. 500కోట్లతో నిధి హామి ఏమైంది ? ఎంపీ సంజయ్**

*కోరుట్ల (మేడిపల్లి), ప్రభాతవార్త*



గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ. 5వందల కోట్లు సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తాని హామి ఏమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రశ్నించారు. 14వ రోజు 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్ర కోరుట్ల నియోజకవర్గంలోని వెంకటాపూర్, మోహన్‌రావుపేట్ గ్రామాల్లో ముగించుకొని వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండలంలో అడగుపెట్టారు. గల్ఫ్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారం తలకెక్కిందని, గల్ఫ్ కార్మికులను ఉద్దేశించి చులకనగా మాట్లాడుతున్నాడని, గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంగతి దేవుడెరుగు.. గల్ఫ్‌లో చనిపోతే వారి శవాలను తీసుకురాలేని అసమర్థుడు కేసీఆర్ అని విమర్శించారు. ఎంతో మంది గల్ఫ్‌లో ఉద్యోగాలు దొరుకక, ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోయి జైళ్లలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంఓ ఉన్న పార్టీయే రాష్ట్రంలో ఉంటే గల్ఫ్ కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. విదేశాలతో మాట్లాడి అక్కడున్న సమస్యలను, ఇబ్బందులను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. బీజేపీ ఒక్కసారి అవకాశమిస్తే గల్ఫ్ కార్మికుల సంక్షేమ డిమాండ్లన్ని నెరవేర్చడంతో పాటూ గల్ఫ్ బాధిత కుటుంబాలకు ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అవగాహన

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని కోరుట్ల వెటర్నరీ కళాశాల ఆధ్వర్యంలో ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన పాడి పశువుల పెంపకంలో దాణ ఉపయోగం వంటి అంశాలపై పాడి రైతులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యుల పశువులకు వచ్చే రోగాలు, పాల ఉత్పత్తి, దాణ పంపిణీ వంటి అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారధలింగారెడ్డి, వెటర్నరీ కళాశాల వైద్యులు, రైతులు పాల్గొన్నారు.

## పలు వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్యలతో పాటు కేటీఆర్ పీఏలు గణరాజు, మహేందర్‌రెడ్డిలు పలు వేడుకలకు హాజరై వేడుక జరుపుకుంటున్న కుటుంబాలతో కలిసి ఫోటోలు దిగి అక్కడున్న వారిని కుశల ప్రశ్నలు అడిగి అభిమానులు అడగ్గానే సెల్ఫీలు దిగి అందరినీ ఆనందింపజేశారు. ఆదివారం సెలవుదినం కావడం వేడుకలు ఎక్కువగా ఉండడంతో ప్రజాప్రతినిధులకు నాయకులకు సెలవుదినం కాస్తా బిజీబిజీగా గడపాల్సి వచ్చింది. పిలవగానే తమకిష్టమైన నాయకులు వేడుకలకు హాజరైనందుకు వేడుకల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

## కేక్ అండ్ బేకర్స్ ప్రారంభం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కేక్స్ అండ్ బేకర్స్ షాప్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు ఆదివారం ప్రారంభి ంచారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బేకరికీ వచ్చే వినియోగ దారులకు నాణ్యమైన ఫుడ్ అందజేయాలని సూచించారు. అనంతరం మంత్రి, ఎమె ్మలేయ్లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్యఅనీల్, జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న రాజ్ కహాని చిత్రం సభ్యులు

మల్యాల, ప్రభాత వార్త:



త్వరలో విడుదలకు సిద్ధంగా ఉన్న భార్గవి క్రియేషన్స్ పతాకంపై నిర్మించిన రాజ్‌కహాని చిత్రం యూనిట్ సభ్యులు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయాన్ని ఆదివారం దర్శించి శ్రీ స్వామివారి సన్నిధిలో చిత్రంకు సంబంధించిన పోస్టర్‌ను పూజలు జరిగిన అనంతరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.... అమ్మ సెంటిమెంట్ అమ్మాయి ప్రేమ ఇతివృతంగా కుటుంబ కథ చిత్రం యూత్‌ని ఆకట్టుకునే విధంగా సినిమా నిర్మించడం జరిగిందన్నారు. చిత్రాన్ని హైదరాబాద్, బెంగళూరు, చొప్పదండి, గజ్వేల్ ప్రాంతంలో చిత్రీకరించమని రానున్న రోజుల్లో మరో సినిమాను కొండగట్టు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శక నిర్మాతలు, హీరో రాజు, కార్తికేయన్, స్థానిక కొండగట్టు దేవస్థానం ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు. .

## తిరుమల తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకున్న రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



7శనివారాల పాటు తిరుమల తిరుపతి దేవస్థాన దర్శనం, తలనీలాల సమర్పణ మొక్కులో భాగంగా 6వ శనివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తలనీలాలు సమర్పించి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలని, బిఆర్ఎస్ పార్టీ దేశంలో బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని వేడుకున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ ఆయురారోగ్యాలో ఉండేలా దీవించాలని, రామగుండం ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని మొక్కుకున్నారు.

## నేడు సైదాపూర్‌లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

### చిగురుమామిడి మండలం నుండి పది మంది లబ్దిదారులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

నేడు సైదాపూర్ మండల తహాశీల్దార్ కార్యాలయంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మద్యాహ్నం 2గంటలకు పంపిణీ చేయనున్నట్లు, ఇందులో భాగంగా చిగురుమామిడి మండలం నుండి 10 మంది లబ్దిదారులకు కూడా కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేయనున్నట్లు తహాశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ తెలిపారు. ఇందులో భాగంగా కళ్యాణలక్ష్మి లబ్దిదారులు, ఇందుర్తి 03, చిగురుమామిడి 01, బొమ్మనపల్లి 01, రామంచ 01, ముదిమాణిక్యం 01, రేకొండ 01, ఉండగా, షాదీముబారక్ లబ్దిదారులు, ఉల్లంపల్లి 01, కొండాపూర్ 01 తో కలిపి మొత్తంగా 10 చెక్కులను సంబంధిత లబ్దిదారులు తమ చెక్కులను తీసుకోవాలని తహాశీల్దార్ కోరుతున్నారు.

## స్వర్గీయ బొమ్మ వెంకన్న 81వ జయంతి వేడుకలు

### వందల సంఖ్యలో హాజరైన అభిమాన జనవాహిని

చిగురుమామిడి, ప్రభాతవార్త

ఇందుర్తి పాత నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బొమ్మ వెంకన్న 81వ జయంతి వేడుకలు చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో ఆదివారం రోజున వందలాది మంది అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్నూరు కాపు సంఘ నాయకులు తదితరులు బొమ్మ వెంకన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళీ అర్పించారు. ఈ ప్రాంతంలో వారి పరిపాలన కాలంలో చేసిన అభివృద్ధి పనులను కొనియాడుతూ, ఎంతోమంది



రాజకీయ నాయకులకు ఆదర్శమైన వ్యక్తిత్వం బొమ్మ వెంకన్నది గారిది అని, మరిచిపోని, మరపురాని మధురమైన గొప్ప మనిషి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ శ్రీరాం చక్రవర్తి, చిటుమల్ల రవిందర్, కంది శంకర్, వంగర మల్లేశం, కంది తిరుపతిరెడ్డి, దాసరి ప్రవీన్ కుమార్, ఎండీ షాబొద్దిన్, బుర్ర శివలీల, పూదరి వేణు, చింతపూల నరెందర్, చింతపూల అంజయ్య, పుల్లూరి రాజయ్య, బండోజు రాజేందర్, బుద్దార్థి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. నా తండ్రి గారైన బొమ్మ వెంకన్న ఆశయాలను భవిష్యత్‌లో కొనసాగించటానికి తన వారసుడిగా తాను రాజకీయంగా సిద్ధంగా ఉన్నానని, తనను ఆశీర్వదించాలని బొమ్మ శ్రీరాం చక్రవర్తి చిగురుమామిడి మండల ప్రజలను కోరుతున్నారు.

## మున్నూరుకాపుల్లో ఐక్యతకే చైతన్య యాత్ర-హక్కుల సాధన

### మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటే లక్ష్యం

### రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య

జగిత్యాల,ప్రభాతవార్త :

అత్యధిక శాతంలో రాష్ట్రంలో మున్నూరుకాపులు ఉన్నా ఆశించిన రీతిలో ప్రయో జనాలు లేవని మున్నూరుకాపుల్లో ఐక్యతతోనే అన్ని సమస్యలకు పరిష్కారం అని అందుకే చైతన్య యాత్ర చేపట్టడం జరిగిందని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ గత 8 ఏండ్లుగా మున్నూరుకాపుల సమస్యలపై పనిచేస్తున్నారన్నారు. ఇదివరకు ఏనాడు పెద్దఎత్తున బహిరంగ సభలు నిర్వహించిన దాఖాలాలు లేవని మా హ యాంలో రెండుసార్లు నిర్వహించడం జరి గిందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని నాపై గురుత రమైన బాధ్యతను పెట్టారన్నారు. రాష్ట్రంలో 40 లక్షలకు పైగా మున్నూరు కాపులు ఉన్నారని రాష్ట్ర జనాభాలో 24 శాతం వున్నా ఆశించిన ప్రయో జనాలు లేవన్నారు. వాస్తవానికి మున్నూరు కాపుల్లో కొరవడిన ఐక్యతతోనే నష్టపో తున్నార న్నారు. మున్నూరుకాపుల్లో ఐక్యత సాధనకోసం, హక్కుల సాధనకోసం రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య యాత్రలను చేపట్టడం జరుగు తోందన్నారు. జగిత్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఒకే రోజున చైతన్య యాత్ర ప్రారంభం అవుతుందని 20న జగిత్యాలలో చైతన్య యాత్ర ఉంటుందని దేవయ్య తెలిపారు. అన్ని పార్టీల్లో మున్నూరుకాపులు ఉన్నారని రాజకీయాలకు అతీతంగా చైతన్య యాత్రకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలకు ప్రభుత్వం ఏదో ఒక పథకాన్ని అమలుచేస్తూ లబ్ది చేకూరుస్తోందని మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని దేవయ్య ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో




పెద్ద ఎత్తున సభ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తు న్నామని అందులో భాగంగా మున్నూరు కాపుల్లో ఐక్యత కోసం చైతన్య యాత్రను చేపట్టడం జరిగిందని కొండ దేవయ్య చెప్పారు. చైతన్య యాత్రను విజయవంతం చేయడానికి రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపులు కదలి రావాలని దేవయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు బాధినేని రాజేంధర్, ప్రధాన కార్యదర్శి బండారి రాజుకుమార్, కోశాధికారి దీటి అంజయ్య, కొలగాని శ్రీనివాస్, అడవ గంగన్న, సమీండ్ల శ్రీనివాస్, సాగర్, రమేష్, హన్మంతుపటేల్, కొత్త లక్ష్మణ్‌లు ఉన్నారు.

## కళ్యాణ మండపం ప్రారంబం

ఎలిగేడు,ప్రభాతరవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి శ్రీమల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో కీర్తిశేషులు అల్లంకి భూమయ్య సుశీలల జ్ఞాపకార్థం వారి కుమారులైన అల్లంకి ఆనందం అల్లంకి సత్యనారాయణలు పదిలక్షలు వెచ్చించి నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఆదివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా అల్లంకి ఆనందం సత్యనారాయణ మాట్లాడుదూ మాస్వగ్రామమైన లాలపల్లి గ్రామానికి ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో మా తల్లిదండ్రులు జ్ఞాపకార్థం గ్రామస్థులు కోరిక మేరకు కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు తెలిపారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, నాయకులు మాజీ సర్పంచి క్రాంతి కుమార్, బద్దం తిరపతిరెడ్డి ,కళ్లెం శ్రీనివాసరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ఎన్ఎస్ గార్డెన్స్‌లో దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు జమీరుద్దీన్, అష్రఫ్, సయ్యద్ అహ్మద్, షకీల్ ఉల్లా తదితరులున్నారు.

## క్యారం పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన ఎలిగేడు వాసి

ఎలిగేడు,ప్రభాతవార్త :




ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన చింతకుంట మనోహర్‌రావు ఈ నెల 9,10న హైదరాబాద్‌లోని ఎస్సీ క్యారం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెటర్న్ క్యారం పోటీల్లో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయ్యారు. ఈ నెల 23,24 కలకత్తాలో జరిగే జాతీయస్థాయి పోటీలక ఎంపిక కావడం పట్ల ఎలిగేడు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలం లోని పెగడపల్లి గ్రామానికి చెందిన బొయినిపల్లి లక్ష్మణ్‌రావు తల్లి అనంత లక్ష్మీ ఆరురోజుల క్రితం ఆనారోగ్యం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం



కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నంచర్ల సింగల్‌విండొ చైర్మన్ మంత్రి వేణుగోపాల్, నాయకులు మాదారపు కర్ణాకర్ రావు, తడకమడ్ల శ్రీనివాస్ రెడ్డి, పలుమారు మల్లేష్ యాదవ్, విజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మెటుపల్లి వార్త

# వరి నాటు ఎకరానికి అయిదు వేలు, బీహార్ కూలీల ప్రతిభ

## 16 మంది కూలీలతో ఒకే రోజు అయిదు ఎకరాల నాటు వేత పురుషులు నాటు వేస్తున్న దృశ్యాన్ని ఆసక్తిగా చూస్తున్న గ్రామస్థులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో వరి నాటు ఎక్కువగా మహిళలు మాత్రమే వేస్తారనే విషయం మనకు తెలుసు. కానీ నేడు వరి నాటు పురుషులు కూడా వేయవచ్చు అని బీహార్ కూలీలు నిరూపిస్తున్నారు. ఒక ఎకరానికి అయిదు వేల రూపాయలు తీసుకొని నారు తీయడం నుండి నాటు వేయు వరకు వీరు పనిచేస్తు అందరిని ఆశ్చర్యంలో పడవేస్తున్నారు. ఆదివారం రోజున



చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు ఎకరానికి అయిదు వేల చొప్పున అయిదు ఎకరాలకు గాను ఇరవై అయిదు వేల రూపాయల ఖర్చుతో 16మంది పురుష కూలీలతో ఒకే రోజు అయిదు ఎకరాల నాటు వేయించినట్లు రైతు తెలిపాడు. ఒకే రోజు అయిదు ఎకరాల్లో నాటు వేయించడం వలన పని తొందరగా పూర్తి కావడంతో బాటు సమయం కూడా ఆదా అవుతుందని రైతు అంటున్నాడు. పురుషులు నాటు వేస్తున్న ఈ దృశ్యాన్ని చూడటానికి గ్రామస్థులు ఆసక్తిగా వచ్చి చూస్తున్నారు. ఇప్పటికే మండలంలో చాలా వరకు గ్రామాల్లో బీహార్ వలస కూలీలు నాట్లు వేస్తున్న విషయం తెలిసిందే. ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న కూలీలతో తమకు నష్టం వాటిల్లుతుందని, తాము కూడా ఆదే కూలి డబ్బులతో పనిచేయటానికి సిద్ధంగా ఉన్నామని స్థానిక కూలీలు గ్రామాల్లో చర్చలు చేస్తున్నట్లు సమాచారం.

## ఆరట్టు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



పట్టణంలోని ఆయ్యప్ప ఆలయం నుంచి చెన్నకేశవనాథ స్వామి ఆలయం వరకు ఆదివారం శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. అనంతరం చెన్నకేశవనాథ స్వామి ఆలయం వద్ద గల కోనేరులోఅయ్యప్ప మూలవిరాట్ విగ్రహానికి అయ్యప్ప దీక్షాపరులు జలాభిషేకం, పంచామృతాభిషేకంను నిర్వహించారు. కాగా ఇట్టి ఉత్స వాల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వివాహా మహోత్సవానికి హాజరైన మంత్రి ఎమ్మెల్యే

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన పిఎ భీమగోని తిరుపతి కుమారుడు సిద్ధార్థగౌడ్-వర్షశ్రీల వివాహ మహోత్స వానికి కుటుంబ సభ్యులతో ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా ఇట్టి వివాహ మహోత్స వానికి మంత్రితో పాటు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మహరాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు, రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ చైర్మెన్ రాజేశంగౌడ్‌లు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 20,116 విరాళం అందించిన దాతలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణ అభివృద్ధి కోసం దాతలు ఆరెల్లి మమత - గణేష్ గౌడ్ రూ. 20,116 ఆలయ నిర్వాహకులకు అందజేశారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లె గ్రామస్థులు మేడిపల్లి రాజేశ్వరి - మొగిళి పటేల్ (గోవింద) రూ. 5116 విరాళాలు ఇచ్చి అభివృద్ధికి సహకరించారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షరాబ్యాసం ప్రారంభం

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రతిష్ట ఆనంతరం మొదటి అక్షరాబ్యాసాన్ని ఆదివారం వేద పండితులు ప్రారంభించారు. ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన గోనెరవలి మహేష్ దంపతుల కూతురు శాన్వికకు ఆదివారం అక్షరాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. ప్రతిష్ట తర్వాత అక్షరాబ్యాసం ప్రారంభించడం మొదటిసారని, ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్య కుమారులు చిన్నారి సాన్వికకు అక్షర శ్రీకారం చుట్టి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతుందని, ఆదివారం పలువురు విద్యార్థులు సరస్వతి మాతను దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులైనారు. నూతన వాహనాలకు పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

## వివాహ వేడుకలకు హజరైన ఎమ్మెల్సీ

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం ఘన్ముకుల గ్రామస్తుడైన వీణవంక విండో డైరెక్టర్ కట్కూరి మధుసూదన్ రెడ్డి కుమార్తె వివాహం ఆదివారం మండలంలోని చల్లూరు వెంకటేశ్వర గార్డెన్‌లో జరుగగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధావ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లతా శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ బాల కిషన్ రావు, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి తో పాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కరీంనగర్ సభకు తప్పకుండా హాజరుకావాలి

### - నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



ప్రజా సంగ్రామ యాత్ర - 5 ముగింపు సందర్భంగా ఈనెల 15న కరీంనగర్ లో నిర్వహించే బహిరంగ సభకు తప్పకుండా హాజరుకావాలని కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ సభ విజయవంతం కోసం మండలంలోని మక్తపల్లిలో ఆదివారం మండల శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు పార్టీ ముద్రించిన గోడ పత్రాలను ఆహ్వాన పత్రికలను బూత్ కమీటీల వారిగా పంపిణీ చేశారు. మక్తపల్లి గ్రామంలో ఆహ్వాన పత్రికల ద్వారా కొంత మంది ఆహ్వానించారు. కరీంనగర్ సభకు ముఖ్య అతిధులుగా జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా హాజరువుతున్నారని నియోజకవర్గ కన్వీనర్ తెలిపారు. టిఆర్ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్ర మొదలుపెట్టారని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజలు పెద్దఎత్తున మద్ధతు పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా ఈసీ మెంబర్ తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పల్లె కుమార్, మల్లెత్తుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్కల్ టిఆర్ఎస్ గ్రామ కమిటి నియామకం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం కోర్కల్ గ్రామ టిఆర్ఎస్ నూతన కమిటి ఆదివారం గ్రామ సర్పంచ్ మర్రి వరలక్ష్మి స్వామితో పాటు గ్రామ నేతల ఆధ్వర్యంలో నియామకం జరిగింది. అధ్యక్షునిగా కొలిపాక రాకేష్, ఉపాధ్యక్షునిగా పూదరి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బుడిగే బీరయ్య, జాయింట్ సెక్రటరీగా ఎల్కపల్లి శివలు నియామకం కాగా గ్రామ యూత్ అధ్యక్షునిగా ఈరవేణి శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా అంబాల రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పూదరి సాయి కిరణ్‌లు నియమించి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కండువా కప్పారు.

## నూతన వధువరూలను ఆశీర్వదించిన తుమ్మెటి సమ్మిరెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ వివాహానికి జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు డాక్టర్ బల్మూరి వెంకట్ - డాక్టర్ రమ్యల కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, ఓసి జేఏసి అధ్యక్షులు నల్ల కొండల్ రెడ్డి, నాయకులు పాకాల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ప్రౌడ్ ఆఫ్ ఐకాన్ అవార్డు అందుకున్న ఒగ్గు కళాకారుడు ఎగ్గేటి శ్రీధర్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు ఎగ్గేటి శ్రీధర్‌కి స్వామి వివేకానంద ప్రౌడ్ ఆఫ్ ఐకాన్ అవార్డుని కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజన్ బాబు, నీరాజ్ చావ్లా చేతుల మీదుగా ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమం లో షీల్డ్, ప్రశంస పత్రాన్ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ కళాకారులని గుర్తించి ప్రోత్సాహించిన ఫౌండేషన్ నిర్వాహకులకు గ్రామీణ కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. మడిపల్లి గ్రామానికి చెందిన ఎగ్గిడి శ్రీధర్‌కు అవార్డు రావడం పట్ల గ్రామస్థులు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.



# ప్రజా సంగ్రామ యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయండి



చొప్పదండి ప్రభాతవార్త:

డిసెంబర్ 15న కరీంనగర్ ఎస్ఆర్ఆర్ గ్రౌండ్‌లో నిర్వహించే ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభకు ముఖ్య అతిథిగా బిజేపి జాతీయ అద్యక్షులు జెపి నడ్డా హజరౌతారని, ఈ సభలో వేలాదిగా కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా బిజేపి కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అద్యక్షులు కరీంనగర్‌పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ చేపట్టిన ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర గత నెల 28న బైంసా లో ప్రారంభమై చొప్పదండి నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్బంగా చొప్పదండి నియోజక వర్గంలోని కార్యకరనతలు ప్రజలు వేలాదిగా ప్రజా సంగ్రామ యాత్ర పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ అద్యక్షులు బత్తిని ప్రశాంత్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకట రమణ, పట్టణ యువ మోర్చా అద్యక్షులు తాడూరి శివకృష్ణ, పట్టణ ఉపాధ్యాక్షులు రొడ్డవేణి రాజు, జిల్లా యువ మోర్చ కార్యవర్గ సభ్యులు గుర్రం సమర్ రెడ్డి, నాయకులు సాంబారి వెంకటరమణ, చిల్ల శ్రావణ్‌కుమార్, అనుకారి సాయిక్రిష్ణ పాల్గొన్నారు.




## జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్‌లోని విద్యా సంస్థల అదినేతల ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ట్రస్మా రాష్ట్ర అద్యక్షులు యాదగిరి శేఖర్‌రావు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఆదినేత నరేందర్ రెడ్డి సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డిలుప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు జ్ఞాన సరస్వతి ఆలయాన్ని సందర్శించి జ్ఞాన సరస్వతి, వినాయక లక్ష్మీదేవి, లలితాదేవి, పంచముఖ ఆంజనేయ స్వామి, మానస దేవిలను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవీన్‌కుమార్, ట్రస్మా నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, గోనె రవి, కుర్మచలం రత్నాకర్, శేషన్న, పలువురు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి సన్మానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజకీయ సమీక్ష కమిటీ సభ్యులుగా నియమితులైన కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని ఆదివారం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్సీ నివాసంలో శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్బంగా ఆయనను ఘనంగా సత్కరించారు.జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరినాగభూషణం,తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, కౌన్సిలర్ దుర్గయ్య,నాయకులు గాజుల రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## డివైసిఎంఓను పరామర్శించిన సింగరేణి డైరెక్టర్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవలే యాక్సిడెంట్‌లో గాయపడి చికిత్స పొందుతున్న సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌ను సంస్థ డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, డి.సత్యనారాయణ రావు, ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ ఆదివారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## సిరిసిల్ల వాసికి తెలుగు బుక్స్ ఆప్ రికార్డ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని కవి అకుల రాజ్యలక్ష్మికి పెద్దపెల్లి జరిగిన గౌతమేశ్వర సాహితీ కళా సేవ సంస్థ అధ్వర్యంలో తెలుగు బుక్ అవార్డు అందజేశారు.అష్ట విధ కవితోత్సవం చతుర్విద కవన సోయగంలో కరీంనగర్ అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అవార్డు అందజేశారు. అనంతరం రాజ్యలక్ష్మిను శాలువ మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి సబితా కుమారి,సంస్థ ప్రతి నిధులు దూడపాక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమస్యలకు పరిష్కారం చూపేది సైన్స్

### జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



దేశ అభివృద్ధికి సైన్స్ పునాది అని,సామాజిక సమస్యలకు పరిష్కరం చూపేది సైన్స్ అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముఖి సైన్స్‌రాష్ట్ర స్థాయి సంబురాలు అదివారం ఘనంగా ముగిశాయి.ముఖ్యఅతిథిగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు, అదనపు ఎస్పి చంద్రయ్య హజరయ్యారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిశోదనల ద్వారా అర్ధిక అభివృద్ధితో పాటు మానవ వనరుల అభివృద్ధి జరిగే విధంగా చూడాలని అన్నారు.విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన పెంపోందించుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలు అవుతారని అన్నారు. భారత దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పేదరికం,అకలి వీటిని శాస్త్రీయ పరిశోదనలు ద్వార తరమి కోట్టలని పేర్కొన్నారు.ప్రపంచం అంత పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని వాటి వల్ల భూమి వేడిక్కి అనేక అనర్ధాలు కల్గుతున్నాయని తెలిపారు.అనంతరం విద్యార్థులకు సర్టిపికేట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి విశ్వ ప్రసాద్,రంగినేని మోహన్ రావు,జన విజ్ఞాక్షన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వరరావు, శ్రీనాథ్, వరప్రసాద్,తంగరాజు,ఇస్రో శాస్త్రవేత్త ప్రసాద్, గుర్రం అంజనేయిలు, ప్రధాన కార్యదర్శి గుర్రం అంజనేయిలు, గంగరాజు, లక్ష్మినారయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటా

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావుకు జీవితాంతం రుణపడి ఉంటానని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రిని ఆయన కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల బహిరంగ సభలో ఎమ్మెల్యే నిధులను మంజూరు చేయాలని కోరగా మల్యాల మండలం లోని సుప్రసిద్ద పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానానికి 100 కోట్లు ప్రకటించడంతో సిఎమ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మల్యాల మండలంలోని మద్దుట్ల వద్ద లిఫ్టు ఇరిగేషన్‌ప్రాజేక్టు పోతారం, నారాయణ పూర్ రిజర్వయర్ పనులు ప్రారంబముతో మా ప్రాంత ప్రజల, రైతుల కష్టాలు తీర్చిన రైతు బందువుడు కెసిఆర్ అని అన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి అదనంగా 10కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 27న అయ్యప్ప జాతర

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల డిసెంబర్ 27న ఘనంగా అయ్యప్ప స్వామీ జాతర,అయ్యప్ప మహా పడిపూజ జరుగుతుందని గురుస్వామి నీలం దశరథం రెడ్డి స్వామి తెలిపారు. అనంతరం అన్నదానం,సుహాసినీలకు కుంకుమార్చన పూజ,మహిషాసుర మర్ధన కార్యక్రమం భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించబడుతుందని మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రతిరోజు చిన్న పడిపూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారి లక్ష్మిపతి,కళాశ్రీ అధినేత గుండేటి రాజు,జిడిగే శ్రీనివాస్,చిక్కుల భూమయ్య,పూర్ణిమ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఒడ్డెర సంఘం అధ్యక్షులు

### వల్లెపు మొగిలి జన్మదిన వేడుకలు

జగిత్యాల,ప్రభాతవార్త :



రాష్ట్ర ఒడ్డెర సంఘం అధ్యక్షులు,జగిత్యాల 7వ వార్డు బిఆర్ఎస్ నాయకులు వల్లెపు మొగిలి జన్మదినం సందర్బంగా ఆయన స్వగృహంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వార్డు యువకులు,వార్డు యూత్ సభ్యులతో కేక్‌కట్ చేసిన వల్లెపు మొగిలి,ఈ సందర్బంగా తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్సీ కవిత,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ల సహకారంతో పట్టణంలోని 7 వార్డు అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

# సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదు

**- టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

**- పాదయాత్ర నిర్వహించిన గురుస్వామికి ఘనంగా సన్మానం**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** సంకల్పం ఉంటే సాదించలేనిది ఏదీ లేదని అయ్యప్ప గురుస్వామి రాచ విద్యాసాగర్ నిరూపించారని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి అలయంలో వికాస్ డిగ్రీ అండ్ పిజీ కళాశాలల అధినేత దిడ్డి శ్రీనివాస్ ఆద్వర్యంలో సిరిసిల్ల నుంచి శబరిమలకు పాదయాత్రను విజయవంతంగా ముగించుకుని వచ్చిన సందర్బంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. పాదయాత్ర నిర్వహించిన అయ్యప్ప గురుస్వామి రాచ విద్యాసాగర్, శిష్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కొండూరి మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా గురుస్వామి విద్యాసాగర్ అయ్యప్ప మాల దరిస్తూ వేలాది మంది స్వాములను తయారు చేశారని కొనియాడారు. అయ్యప్ప మాల దరిస్తూ సంస్రృతి సంప్రదాయాలను తెలుపుతూ దైవభక్తిని నేటి యువతలో పెంపొందిస్తున్నారని పెర్కోన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మహచండీ యాగాన్ని నిర్వహించగా అదే స్పూర్తితో సిరిసిల్లలో గురుస్వామి విద్యాసాగర్ చండీహోమం విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఆయన కార్యదీక్షత తెలుస్తుందన్నారు. సిరిసిల్ల నుంచి శబరిమల వరకు 12 వందల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించడం అంటే సులభం కాదన్నారు. 69 సంవత్సరాల వయసులో గురుస్వామి పాదయాత్ర నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసుకోవడం అభినందనీయమని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల నుంచి శబరిమలకు గురుస్వామి ఆయన స్వాములు పాదయాత్రగా వెళ్ళి రావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతకు ముందు జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి గురుస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘురామశర్మ, హరిహరపుత్ర అయ్యప్ప ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గడ్డం భగవాన్, గురుస్వాములు దుబ్బ విశ్వనాథం, కల్లూరి రాజు, ఎర్రం శంకర్, కూన సురేష్, అన్నల్‌దాస్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ తండ్రి ఎలుక రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట సింహాచలం జగన్,యేలేటి కృష్ణరెడ్డి తదితరులు ఉన్నారు.

# జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**- కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా బలోపేతం చేయాలి**

**- రాష్ట్ర రాజకీయాల్లో జగిత్యాల కీలక పాత్ర పోషించనుంది**

**- 5 ఎమ్మెల్యేలు,3 ఎంపీ సీట్లు గెలుపొందేలా కృషి చేయాలి**

**- తెలంగాణ ప్రజల ఆకాంక్ష కాంగ్రెస్ నెరవేర్చింది**

**- ప్రభుత్వ విద్యాలయాలను బలోపేతం చేయలేక నిర్వీర్యం చేస్తోంది**

**- మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు**

**- రూ.5 లక్షల కోట్ల అప్పులతో ఒక్కొరిపై రూ.1 లక్ష అప్పు భారం మోపారు**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని,కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సన్మానించారు.స్వీట్ తినిపించారు.కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లను శాలువాలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పెద్దపల్లి,నిజామాబాద్,కరీంనగర్ పార్లమెంటరీ స్థానాలు కీలకం అన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పతాకం ఎగురవేసి,ప్రభుత్వ ఏర్పాటులో జగిత్యాల కీలకపాత్ర వహిస్తుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉంది.తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు.సమాచార హక్కు చట్టం,ఉపాధి హామీ చట్టం,విద్యా హక్కు చట్టంతో పారదర్శకంగా పాలన సాగించింది.అంతర్జాతీయ ధరలు పెరిగినా సామాన్యులపై భారం పడకుండా రాయితీ కల్పించామని,మద్దతు ధర ప్రకటించడంతో పాటు,అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌ది అని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలోని నదీజలాల దోపిడి నేటికి కొనసాగుతోంది,హైదరబాద్‌లో ప్రతి ఉద్యోగం తెలంగాణ ప్రజలకు దక్కాల్సిన ఉద్యోగాలు దక్కడం లేదు అని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలం అయిందని,కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో టిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయాయని,అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందాయని విమర్శించారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 2014కు ముందు కాంగ్రెస్ పాలనతో పోల్చుకోవాలని హితవు పలికారు.తెలంగాణలో చెక్కర కర్మాగారాలు పునఃప్రారంభిస్తారని భావిస్తే చెక్కర ఫ్యాక్టరీలు మూసివేసి రైతులను నిరాశపరిచారన్నారు.మల్లికార్జున్ కార్గే నాయకత్వంలో సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ,రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి అధికారంలోకి తీసుకువస్తామని అన్నారు.కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా కృషి చేస్తానని అన్నారు.కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పార్టీ కోసం పనిచేస్తామని అన్నారు.అందరి సహకారంతో జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్‌కు పునర్ వైభవం తీసుకువస్తామని లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, దేవేంధర్‌రెడ్డి, కండ్లపల్లి దుర్గయ్య,సీనియర్ నాయకులు దేవేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధరా రమేష్‌బాబు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మన్సూర్,పట్టణ అధ్యక్షులు నేహాల్, రమేష్‌రావు,మైనార్టీ నాయకులు మహిపాల్, లైసెట్టి విజయ్, మహేష్ పాల్గొన్నారు.

# సిఐటియూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక





**కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా సిఐటియూ 10వ మహాసభలు విజయవంతం అయ్యాయని,సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాలడుగు సుధాకర్ తెలియజేశారు.జిల్లా కేంద్రంలోని ముకుంద లాల్ మిశ్రా భవన్‌లో ఘనంగా ఈ మహాసభలు నిర్వహించి,ఆదివారం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా గీట్ల ముకంద రెడ్డి,జిల్లా కార్యదర్శిగా ఎడ్ల రమేష్ ఎన్నికయ్యారనీ,మహాసభల పరిశీలకుడు సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాలడుగు సుధాకర్ తెలియజేశారు.ఈ సందర్భంగా పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ 10వ జిల్లా మహాసభలకు జిల్లా నలుమూలల నుండి ఉద్యోగ,కార్మిక సంఘాల ప్రతినిధులు తరలి వచ్చారని పేర్కొన్నారు.వారితో గత 3 సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలను, అనుభవాలను సమీక్షించుకొని బలహీనతలు, లోపాలను అధిగమించి రాబోయే రోజుల్లో సిఐటియు ఉద్యమ బలోపేతానికి సమగ్రమైన చర్చ జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలోని 16 మండల కేంద్రాలు ఆందోళన ప్రచార కేంద్రాలుగా మారాలని, గ్రామస్థాయి కార్మిక వర్గానికి మండల స్థాయిలోనే సమస్యల పరిష్కారం కోసం సిఐటియు వేదిక కావాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు లక్షల మంది కార్మిక వర్గానికి ఉపయోగపడే ఈఎస్ఐ హాస్పిటల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, ట్రాన్స్పోర్ట్, హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. పవర్లూమ్ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆశ, మున్సిపల్, గ్రామపంచాయితీ, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికు లందరినీ పర్మినెంట్ చేయాలని, వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయం ప్రభుత్వం ఇచ్చేలా కార్యచరణ చేపాట్టాలన్నారు. రైస్, సీడ్, ఫీడ్, జినింగ్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులందరికీ షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి హైస్కిల్డ్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో నిరంతరం కార్మిక వర్గ ఉద్యమానికి, రైతన్న ఉద్యమానికి,ప్రజా ఉద్యమాలకు పెద్దదిక్కుగా సిఐటియూ పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఆయన జిల్లా నూతన కమిటీ పూర్తి వివరాలను వెల్లడించారు.అందులో జిల్లా అధ్యక్షుడుగా గీట్ల ముకంద రెడ్డి,జిల్లా కార్యదర్శగా ఎడ్ల రమేష్, కోశాధికారిగా జి.రాజేశం, ఉపాధ్యక్షుడుగా ఉప్పునూటి శ్రీనివాస్, గుడికందుల సత్యం,జనగాం రాజమళ్లు, జిల్లా సహాయ కార్యదర్శిగా కొప్పుల శంకర్, పున్నం రవి,మరెళ్లా శ్రీలత ఎన్నికైనట్లు పేర్కొన్నారు.అదే విధంగా జిల్లా కమిటీ సభ్యులుగా పిల్లి రవి,గట్టు సతీష్, ఆర్.వెంకట రమణ,జి నర్సిహ్మారెడ్డి, ముక్కెర బజ్జమ్మా,ముల్కల శ్రీనివాస్,కదిరే రమేష్, ఎలుక విజయ లక్ష్మీ,రచర్ల మల్లేశం, పులిపాక ప్రసాద్, దూడం గంగాదర్,లక్ష్మీ నారాయణ, వి.శ్రీనివాస్, చౌదరి సంపత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.నూతన జిల్లా కమిటీకి సిఐటీయూ రాష్ట్ర కమిటి తరుపున అభినందనలు ఆయన తెలియజేశారు.



# నిరుపేదలకు ఎమ్మెల్యే కోరుకంటి భరోసా

**- ఆడపడుచుల పెళ్లికి అండ**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** నిరుపేదలకు నేనున్నా అనే భరోసాను ఇస్తూ ఆడపడుచుల పెళ్లికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అండగా నిలుస్తున్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి విజయమ్మ ఫౌండేషన్ ద్వారా నిరుపేద మహిళల పెళ్లికి పుస్తె మట్టెలతోపాటు నగదు అందిస్తూ అండగా నిలుస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ క్రమంలోనే తాను తిరుపతిలో ఉన్నప్పటికీ పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లిలో ఆదివారం జరిగిన ఓ నిరుపేద యువతి వివాహానికి అన్ని తానై అండగా నిలిచాడు. గ్రామానికి చెందిన దూస లక్ష్మణ్ రాజేశ్వరీ దంపతుల కుమార్తె అనురూప వివాహానికి తోడుగా నిలవాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే చందర్ దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఆయన విజయమ్మ ఫౌండేషన్ ద్వారా పుస్తె మట్టెలతోపాటు నూతన వస్త్రాలు, 20వేల రూపాయలను అందించి అండగా నిలిచాడు. అంతేగాకుండా తిరుపతి నుంచి ఫోన్ ద్వారా నూతన వధూవరులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలోని నిరుపేద మహిళలకు ఏ కష్టం వచ్చి అండగా ఉంటానని కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, వీసారపు రమేష్, మాదాసు అరవింద్, డిష్ నగేష్, కడారి చంద్రయ్య, మంత్రి రాంచందర్, పెసరి మల్లేష్, డీకొండ నర్సయ్య, గుళ్ల శ్యాంసుందర్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన చేరికలు

**- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి 30వ వార్డు కౌన్సెలర్ హాబీబా బేగం ఖదీర్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆదివారం మూన్ ఫంక్షన్ హాల్‌లో పట్టణానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు 150 మందికి పైగా, 100 మందికి పైగా మహిళా నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మహతా రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్, మున్సిపల్ కౌన్సెలర్లు పెంచాల శ్రీధర్, పెద్ది గీతాంజలి వెంకటేష్, కొమిరిశెట్టి కనకలక్ష్మి శ్రీకాంత్, పైడ పద్మ రవి కుమార్, నూర్జహాన్ ఆష్రఫ్, బెక్కం అంజమ్మ తదితరులున్నారు. అదేవిధంగా మండలంలోని నిట్టూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు మెంబర్ కుంబాల నిరంజన్, అతని అనుచరులు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో ప్రధానంగా కుంబాల సాయి రాం, లింగం నాగరాజు, ఉండింటి శ్రీనివాస్, కోడిపెల్లి రామయ్య, కుంబాల నంబయ య్య, నారాయణ, శంకరయ్య, కారెంగుల మల్లయ్య, మిబ్బారి శ్రీనివాస్‌లున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్



కార్యాలయంలో ఆదివారం వీరికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి, సర్పంచ్ కవిత వెంకట్రాజం, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ రావు, యూత్ అధ్యక్షుడు హరీష్, వార్డు మెంబర్ సంపత్ రెడ్డి, తెరాసా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# షేర్ అలిబాబా దర్గాహ్ భూమిని పరిశీలించిన వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, ఎస్ఐ ప్రమోద్ రెడ్డి

**- మాజిద్ అలీ అక్రమాలను అడ్డుకుంటాం... ప్రాణాలు అడ్డుపెట్టి దర్గాహ్ భూమిని రక్షిస్తాం**

**- సున్నీ మర్కజీ మిలాద్ కమిటి అధ్యక్షులు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మండలంలోని అల్గునూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 79లో గల హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గా భూమిని ఆదివారం వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ నజ్ముద్దిన్, తిమ్మాపూర్ ఎస్ఐ ప్రమోద్ రెడ్డిలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దర్గా అధ్యక్షులు ఎండి. మాజీద్ అలీ, కొందరు భూ మాఫియాతో, అక్రమార్కులతో చేతులు కలిపి దర్గాకు చెందిన ఒక ఎకరా రెండున్నర గుంటల భూమిలో నుండి 22 గుంటల భూమిని తన పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని అట్టి భూమిని ఇతరులకు అమ్మేందుకు చేసిన కుట్రాలపై కరీంనగర్‌కు చెందిన సున్ని మర్కజీ మీలాద్ కమిటి అధ్యక్షులు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి శనివారం తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మసిఉల్లాహ్ ఖాన్‌కు ఫిర్యాదు చేయగా, మసిఉల్లాహ్ ఖాన్ ఆదేశాల మేరకు కరీంనగర్ వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ నజ్ముద్ధీన్ యుద్ద ప్రాతిపదికన విచారణ చేపట్టారు. దర్గా భూములకు సంబంధించిన రెవెన్యూ గ్రామపంచాయతీ, భూమి కొలతలు సర్వే రికార్డులను హద్దులను పరిశీలించారు. షేత్వార్ ఆధారంగా దర్గాహ్ భూమికి సంబంధించిన పూర్తిస్థాయి విచారణ నివేదికను, దర్గాహ్ భూమికి సంబంధించిన పూర్తిస్థాయి విచారణ నివేదికను దర్గాహ్ భూమి వద్ద జరిగిన అంశాలను తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈవోకు సోమవారం అందజేస్తాని వక్ఫ్ ఇన్స్పెక్టర్ నజముద్దీన్ తెలిపారు. దర్గాకు సంబంధించిన భూమిలోని దాదాపు పది చెట్లను దర్గా అధ్యక్షులు మాజీద్





అలీ, అజీముద్దీన్ అనే వ్యక్తి కలిసి ఎలాంటి అటవీ పర్యావరణ, రెవెన్యూ శాఖల అనుమతి లేకుండా చెట్లను నరికివేసి అమ్మారు. ఈ సందర్భంగా సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ మాట్లాడుతూ... మాజీద్ అలీ అనే వ్యక్తి దర్గా అధ్యక్షుడై ఉండి దర్గా భూమిని కాపాడాల్సింది పోయి అక్రమార్కులతో భూ మాఫియాతో చేతులు కలిపి కోట్ల రూపాయల విలువైన దర్గా భూమిని అక్రమంగా ఇతరులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు చేయడం గర్హనీయమన్నారు. ఇలాంటి కళంకిత వ్యక్తులు దర్గా అధ్యక్షుడిగా ఉండేందుకు వీలులేదని, తక్షణమే మాజీద్ అలీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ దర్గా కమిటిని రద్దు చేయాలని ప్రభుత్వ పెద్దలను కోరారు. మాజీద్ అలీ అరాచకాలను, అక్రమాలను అడ్డుకుంటామని, తమ ప్రాణాలు అడ్డుపెట్టి దర్గాహ్ భూమిని, భూ మాఫియా నుండి రక్షించుకుంటామని అన్నారు. కరీంనగర్ రూరల్ ఏసిపి కరుణాకర్ రావు ఆదేశాల మేరకు తిమ్మాపూర్ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి షేర్ అలీబాబా దర్గా భూమిని పరిశీలించారు. 22 గుంటల వివాదాస్పద భూమిలోకి ఇరువర్గాలు వెళ్ళరాదని చెప్పారు. శాంతి భద్రతల సమస్యలను సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇరువర్గాలను హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గాహ్ పరిరక్షణ కమిటినాయకులు ఖాజా బషీరోద్దీన్ హాజీ, సయ్యద్ నదీమ్, వాజీద్, యూసుఫ్ బేగ్, షకీల్, అబ్దుల్ ఫహీమ్, ఇస్మాయిల్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్, ప్రభాతవార్త :** మండలంలోని కొత్తపేట్ గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర నాగాలయం వదద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మాజీ ప్రజాప్రతినిదుల ఆతీ ్మయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ముందుకొచ్చిన తాము ప్రజల మధ్య తిరుగుతూ ప్రజా సేవ కోసం పనిచేస్తామని, ఐకమత్యంతో ముందుకెళ్తామని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ప్రజల కోసం జీవితాలను త్యాగం చేసిన మాజీ ప్రజాప్రతినిధులకు రూ. 5వేలు పెన్షన్ అందించాలని, ఇండ్లు లేని వారికి ఇందు మంజూరీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షుడు మచ్చ నారాయణ, మండల నాయకులు పడాల తిరుపతి, రెబ్బాస్ మల్లయ్య, బాలె చంద్రశేఖర్, అంజయ్య, రామస్వామి, బీరమల్లయ్య, గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, వాసరి రవి, సక్రునాయక్, రాజేశంగౌడ్, కృష్ణమూర్తి, గంగాధర్, రాజేందర్, రవీందర్, మురళి, గంగారెడ్డి, పోశలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా నల్లాల కుమార్

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయూ) జరలిస్టుల సంఘం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని వెల్గటూర్ మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్గటూర్ మండల అధ్యక్షులు నక్క లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగుల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా నాగ సముద్రాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా బండి శ్రీధర్(ప్రజావాణి), ఉపాధ్యాక్షులుగా బాలసాని శ్రావణ్ (ఆంధ్రజ్యోతి), గౌరి ప్రభాకర్ (ప్రజానిఘా),కోశాధికారిగా ఉప్పు రమేష్(మెట్రో ఉదయం) లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. వెల్గటూర్ మండల అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగుల రమేష్,జూపాక కిరణ్,సింగు శ్రీనివాస్‌లకు నూతన మండల,కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# నిరుపేదలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం

**- సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరం**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో 1.80 కోట్లతో సిటీస్కాన్ ఏర్పాటు చేశాం**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిరుపేదలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 17 లక్షల 23 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.వివిధ రోగాలతో శస్త్ర చికిత్సలు చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సిఎం సహాయనిధి ఒక వరం అని అన్నారు.జగిత్యాల మెడికల్ హబ్‌గా మారిందని,100కు పైగా వైద్యులు సేవలు అందుబాటులో ఉన్నాయని,అందరూ వినియోగించుకోవాలని అన్నారు.జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 1.80 కోట్లతో సిటీస్కాన్ ఏర్పాటు చేశామని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.గతంలో కంటే ఆరోగ్యశ్రీలో అత్యధిక వైద్యసేవలు తెలంగాణ రాష్ట్రంలో అందుతున్నాయని ఆరోగ్య శ్రీ సేవలు నిర్వీర్యం చేశారనడం బాధాకరం అని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు.దేశంలో పలు రాష్ట్రాలు తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు.సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరం అని, ఉమ్మడి రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో సిఎం సహాయనిధి చెక్కులు ప్రజలకు అందలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు జాన్, ఎచ్‌సిఎ జిల్లా మెంబర్ దావ సురేష్,ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం

**- నిరుద్యోగ వ్యతిరేక నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దెదించుతాం**

**- జగిత్యాల డిక్లరేషన్ సాక్షిగా విద్యార్థి ఉద్యమం**

**- ఏబీవీపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి కర్ణాకర్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పరిపాలన సాగిస్తున్నారని రాబోయే రోజుల్లో విద్యారంగ పరిరక్షణ కోసం ఎబివిపి ఉద్యమిస్తోందని,జగిత్యాల డిక్లరేషన్ సాక్షిగా విద్యార్థి ఉద్యమం ఎబీవీపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి కర్ణాకర్ అన్నారు.41వ ఏబీవీవి రాష్ట్ర మహాసభలు పురస్కరించుకొని నిర్వహించిన బహిరంగ సభలో జగిత్యాల డిక్లరేషన్‌ను ప్రకటించామని విద్యార్థి వ్యతిరేక నిరుద్యోగ వ్యతిరేక నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామని ఎబీవిపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి కరుణాకర్ తెలిపారు.ఏబీవిపి రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన కార్యదర్శి కరుణాకర్ పాల్గొన్నారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డా.జానారెడ్డి ఝాన్సీ, జిల్లా నాయకులు మురళి, సాయి, నవీన్, రాజుసాగర్ పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. భక్తులు మొక్కులు తీర్చుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## నేడు అయ్యప్ప పడిపూజ

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం సామూహిక అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప స్వాములు తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు గూడెంగుట్ట శ్రీశ్రీ చక్రవర్తుల పురుషోత్తమచార్యులచే అంగరంగ వైభవంగా పడిపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి చందుర్తి మండల పరిసర గ్రామాల భక్తులందరూ పెద్దఎత్తున పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. పూజానంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ నియామకం కాగా ఆది శ్రీనివాస్‌ను చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇందూరి మధు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆది శ్రీనివాస్ చేస్తున్న కృషిని గుర్తించి పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, నాయకులు గంట మల్లేశం, నాగం గణేష్, ఎండీ రహీం, బొడిగె శేఖర్, గుర్రం మధు, ముద్దాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఎమ్ఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుపేద యువతుల వివాహం కోసం రూ.1,00,116 చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నాడని అన్నారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని కొనియాడారు. మండలంలో మొత్తం 72 కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎంపిపి పావని, మండల తహసీల్దార్ మాధవి, డిప్యూటి తహసీల్దార్ వరలక్ష్మి, ఆర్ఐ రవి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ శశి కుమార్, వీఆర్ఏలు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## సెస్ ఎన్నికలపై కాంగ్రెస్ సమీక్షా సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెస్ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వేములవాడ పట్టణం నుండి పాత సత్యలక్ష్మి పేరు ప్రతిపాదనలోకి వచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, బస్ ఛార్జీలను కరెంటు చార్జీల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఇట్టి విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, తూము మధు, కనికరపు రాకేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, దురిశెట్టి అరుణ్‌తేజచారి, నాగుల రాముగౌడ్, తోట లహరి, నాగుల విష్ణు, గడ్డం రేణుక, కోలకాని రాజు, వస్తాది కృష్ణ, లింగంపల్లి కిరణ్, సాబీర్, మామిడాల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## ఒకే మండలం నుంచి ఇద్దరికి డిసిసి పదవులు

### - రుద్రంగి మండల కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండలానికి కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక ప్రాధాన్యత దక్కింది. ఒకే మండలానికి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులకు వేర్వేరు జిల్లాల బాధ్యతలు అప్పగించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఆది శ్రీనివాస్‌కు అవకాశం దక్కగా, మానాల గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి వరుసగా రెండోసారి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఢిల్లీ కేంద్రంగా టిపిసిసి జాబితాతో పాటు జిల్లా అధ్యక్షుల జాబితాను ఏఐసిసి విడుదల చేసింది. ఈ జాబితాలో ఆది శ్రీనివాస్, మానాల మోహన్‌రెడ్డిలకు చోటు దక్కడం చర్చనీయాంశంగా మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం నుంచి ఇద్దరు నేతలు కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా నియమితులు కావడంతో రుద్రంగి, మానాల కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెండు జిల్లాల్లో కీలక బాధ్యతలు అప్పగించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ నెట్ అందజేత

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ మున్సిపాలిటీ నాంపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన క్రీడాకారులకు ఆదివారం టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ వాలీబాల్ నెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువజన కాంగ్రెస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మాజిద్ ఖాన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

తెలంగాణ యువజన కాంగ్రెష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల పట్టణానికి చెందిన మాజిద్ ఖాన్ నియమించారు. రాష్ట్ర యువజన అసెంబ్లీ అధ్యక్షుడు శివసేన రెడ్డి నియమించినట్లు మాజిద్‌ఖాన్ అధివారం తెలిపారు. ఈ సందర్భంగా మాజిద్‌ఖాన్ మాట్లాడుతూ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మరింతం కృషి చేస్తానాని అన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల ఆదరణ

రామడుగు ప్రభాతవార్త:



బిజేపి రాష్ట్ర అద్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుంచిమంచి ఆదరణ లభిస్తుందని బిజేపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు రాంకిషన్ పేర్కొన్నారు. భైంసా నుండి కరీంనగర్ వరకు చెపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ ఈ నెల 15న కరీంనగర్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబందించిన ప్రజా సంగ్రామ యాత్ర బహిరంగ సభ ఆహ్వాన పత్రాలను వేదిర గ్రామంలో పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్‌కుమార్ చెపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన రావడంతో రాష్ట్ర ప్రభుత్వం యాత్రను అడ్డుకోవాలని ఎన్ని కుట్రలు ఆటంకాలు కల్పించిన ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంగా కొనసాగిందని అన్నారు. కరీంనగర్ లో జరిగేముగింపు సభకు ముఖ్య అథితులుగా బిజేపి జాతీయ అద్యక్షులు జెపి నడ్డా హాజరుకానున్నారని అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి రాజిరెడ్డి, వంచ శ్రీకాంత్ రెడ్డి, ఏష తిరుపతి, ఎడమ సాయిక్రిష్ణ రెడ్డి, బూత్ కమిటి అద్యక్షులు మంచికట్ల మహేష్, కోతి రాము, బందెల నవీన్, పణ్యాల ప్రశాంత్, మధుకర్ తదితరులు పాల్గోన్నారు.

## రైతు భూమిని పరిశీలించిన సిపిఐ నాయకులు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన కొమ్మట రాములుకు



చెందిన వ్యవసాయ భూమిని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, సిపిఐ నాయకుడు నాగరాజు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాములు ఊరిమీద చేసిన సేవకు ప్రతిఫలంగా గత 45 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం మూడున్నర ఎకరాలు పట్టా భూమిని ఇచ్చింది. అది లావణ్ పట్టా. అందులో 177, 237 సర్వే నెంబర్లలో మొత్తం నాలుగున్నర ఎకరాల భూమి రాములుకు ఉన్నది. గత 42 సంవత్సరాలుగా ఇట్టి భూమిలో జీవనోపాధి కోసం రాములు ఆరుతడి పంటలు వేస్తూ జీవనం సాగిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో రాములు భూమి పక్కన సర్వే నెంబర్ గల దానిని కొనుగోలు చేసిన వ్యక్తి రామయ్య భూమిపై పెత్తనం చెలాయిస్తూ ఆ భూమి నాదేనంటూ రాములును బెదిరించడంతో పాటు అనేక రకాలుగా హింసిస్తూ, ప్రభుత్వం సబ్సీడీపై అందించిన 150 ఫామాయిల్ చెట్లను నాటగా అందులో 80 చెట్లను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఎమ్మార్వో, ఎస్ఐలకు విన్నవించినా రాములకు న్యాయం జరగలేదన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి రాములుకు న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పించాలని కోరారు.

## సెస్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు రాని అభ్యర్థులు

చందుర్తి, ప్రభాతవార్త :

త్వరలో జరిగే సిరిసిల్ల సెస్ ఎన్నికల్లో డైరెక్టర్లుగా పోటీ చేయడానికి ప్రధాన పార్టీల నుండి అభ్యర్థులు ముందుకు రావడం లేదు. సెస్ డైరెక్టర్‌గా పోటీ చేసేందుకు ఒక్కొక్క అభ్యర్థికి సుమారు 50 లక్షల వరకు వ్యయం కానున్న నేపథ్యంలో పోటీ చేయడానికి అభ్యర్థులు ముందుకు రావడం లేదు. ఎన్నికల నామినేషన్‌కు మరో మూడు రోజులు సమయం ఉన్న నేపథ్యంలో అధికార టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించలేదు. ఆయా పార్టీలో ఉన్న వారు కూడా డైరెక్టర్‌గా పోటీ చేయడానికి ముందుకు రావడం లేదు. ఒకవేళ ఎన్నికల్లో ఓడిపోతే 50 లక్షల వరకు నీళ్లల్లో పోసినట్లే అవుతుందని అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ ఇప్పటికే చందుర్తిలో ప్రచారాన్ని పూర్తి చేశారు. ఆర్థికంగా బలంగా ఉన్న నాయకులను ఎన్నికల్లో దింపేందుకు అన్ని పార్టీలవారు అన్వేషిస్తున్నారు. ఏది ఏమైనా సెస్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాయి.

## కల్లూరులో సమాచార హక్కు చట్టంకు తూట్లు

**కల్లూరు, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది. పాలనలో పారదర్శకత పెంచి, అవినీతి అక్రమాల నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీతనం పెంచేందుకు ఈ చట్టం అమల్లోకి వచ్చింది. సుమారుగా 15 సంవత్సరాలు క్రితం ప్రభుత్వం సమాచార కమీషన్ ప్రజలక అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు సమాచారం ఇవ్వడంతో కనీసం కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం బోర్డులే లేవు. బోర్డులు ఏర్పాటు చేయడంలో ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీని వలన ప్రజలు సమాచార హక్కు చట్టం దరఖాస్తులు ఎవరికి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో తికమకలో ఉన్నారు. ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తులు చేస్తే నెల రోజులలోపు సమాచారం ఇవ్వాల్సి ఉన్నా ఏదో ఒక వంకతో దరఖాస్తులను తీసి పంపించడం లేదా సమాచారం లేదని చెప్పడం సమాచారానికి ఇన్ని పేజీలు అంటూ రుసుము వసూలు చేయడం జరుగుతుంది. కల్లూరు మండలంలోని కొన్ని కార్యాలయాల్లో రెండు మూడు నెలలైనా కూడా గడిచిన సమాచారం ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నవి. జిల్లా పాలనాధికారులు తమ జిల్లా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాలలో కూడా సమాచార హక్కు చట్టం అమలుతీరు మీద చర్చించిన ఆనవాళ్ళు కూడా లేదు. ఈ చట్టం పకడ్బంధీగా అమలయ్యేలా ప్రభుత్వం రాష్ట్ర కమీషన్ స్పందించి చట్టం పారదర్శకంగా అమలుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రజలకు చట్టం పట్ల అవగాహన, శిక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## వారాబంధీపై సాగుకు సాగర్ నీరు

**కల్లూరు, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**

కల్లూరు మండల పరిధిలోని యాసంగి వరి పంట సాగుకు డిసెంబర్ 15వ తేదీ నుండి ఏప్రిల్ 23 వరకు 8 విడతలుగా సాగర్ నీరును అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని కల్లూరు ఎన్ఎస్‌పి ఈఈ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయకట్టు పరిధిలోని 33 వేల 700 ఎకరాల్లో పంట సాగవుతుందని పంట సాగుకు విడతల వారీగా సాగు నీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధమైనట్లు ఈఈ తెలిపారు. సాగునీరు పొదుపుగా వాడుకునేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నీరు వృధా చేయరాదని పొదుపుగా వాడుకోవాలని ఆయకట్టు పరిధిలో రైతులకు అవగాహన సదస్సులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయమై రైతులు సహకరించాలని కోరారు.



## మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

### వీసిక్స్, వెలుగు చైర్మన్ వివేక్, రిటైర్డ్ ఐఏఎస్ మురళీ

**సత్తుపల్లి, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):**

మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని వి6 , వెలుగు చైర్మన్ జి. వివేక్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎ. మురళీ లు అన్నారు. సత్తుపల్లి సమీపంలోని కొత్తూరు ఉమా మహేశ్వరరావు తోటలో ఆదివారం మాలల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ కార్యక్రమంలో వారు వీడియో కాన్ఫెరెన్స్ కాల్‌లో మాట్లాడుతూ మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సత్తుపల్లి మాల మహానాడు సీనియర్ సిటిజన్ పిల్లి సర్వేశ్వరరావు మాట్లాడుతూ 1984లో తాను మొదలు పెట్టిన మాల మహానాడు కార్యక్రమం నేటికి తెలుగు రాష్ట్రాలలో కొనసాగడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాలమహానాడు ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి పీవీ రావును కలిసి నడిచామని తన జ్ఞాపకాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. అలాగే మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ ఆయనతోపాటు టిపిసీసీ అధికార ప్రతినిధి కోటూరు మానవతారాయ్, పే బ్యాక్ టూ సొసైటీ ఫౌండర్ జంగం లక్ష్మణ్, మాల మహానాడు నాయకులు గొంతేటి వీరభద్రం, మత్త మాల ప్రసాద్, కవులు, రచయితలు, జర్నలిస్టులు, ఉపాధ్యాయ సంఘాల వారు మాట్లాడుతూ ఎటువంటి సందర్భాలలోనైనా సమస్యలు ఎదుర్కొనేందుకు మాలలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. పేద మాల విద్యార్థులకు ఆర్థికంగాను, విద్యారంగంలోనూ తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పాటునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐజేయు జర్నలిస్టు యూనియన్ డివిజన్ నాయకులు బివి. రామారావు, పిల్లి సురేష్,పీఆర్‌టీయు రాష్ట్ర నాయకులు పిల్లి మల్లిఖార్జున్, రామకృష్ణ, చిరంజీవి, గురవయ్య, విజయ్, రాము, ఆనంద్,, చందు, కామేశ్వరరావు, లాయర్ సుదర్శన్, ఏషియా, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపిల్లకు చిరు కానుక ' కళ్యాణ లక్ష్మీ '

### ఇంటింటికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లలకు వివాహానికి ఆర్థికంగా చేయూతనందించే కళ్యాణ లక్ష్మీ పథకం చిరకానుకగా ముఖ్య మంత్రి కేసీఆర్ అందిస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. పట్టణ మరియు గ్రామాలలో నివశించే నిరుపేద కుటుంబాలకు అందిస్తున్నటు వంటి ఈ బృహోత్తర పథకం ఆడ పడుచులకు వరం లాంటిదని, ఈ కానుకతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన సొంత ఖర్చుతో చీరలను కానుకగా అందిస్తూ తన ఉధారతను చాటుకుంటున్నారు. వేంసూరు మండలంలోని వేంసూరు, బీరాపల్లి, కల్లూరుగూడెం, మర్లపా డు,రాజుపాలెం, తదితర గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కళ్యాణ లక్ష్మీ పథకం తో పాటు షాదీ ముబారక్ మరియు సీఎం సహాయ నిధి కింద మంజూరైనటువంటి చెక్కులను పైన తెలిపిన గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేయడం జరిగింది. ఈ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో సాహసోపేతంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంజూరైనటువంటి పథకాలను ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు అందజేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించి ఆధరించాలని కోరారు. పై గ్రామాలలో చెక్కులు పంపిణీ చేసేందుకు వెళ్లినటువంటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ప్రజలు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప గుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ ముజాహుద్దీన్, ఎండివో వీరేశం, సీఐ హనోక్, ఎస్ఐ సురేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన విద్యార్థులు

**కల్లూరు, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి 11 తేదీలలో సిరిసిల్లలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో తెలుగు




మీడియం నందు కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ద్వితీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఏ. నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రామారావు, మోహన్, రాఘవయ్య, అప్పారావు, నాగేంద్రం, రాజయ్య, పురుషోత్తంతో పాటు పలువురు ఆ పాఠశాల ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

## లంకపల్లి ఎంపిటిసి శ్యామలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని లంకపల్లి ఎంపిటిసి సభ్యురాలు శ్యామలను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ఆశీర్వదించారు. ఎంపిటిసి శ్యామల వివాహం ఈ నెల 14వ తేదీన జరుగు



తుండగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముందస్తుగా శ్యామలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి మాజీ సర్పంచ్ మాచినేని కృష్ణయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, కొప్పుల గోవిందరావు, కొనకాల వెంకటస్వామి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**తల్లాడ, (ప్రభాతవార్త), డిసెంబర్ 11**

తల్లాడలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులు రఫీ-సుల్తానాలను పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అసోసియేషన్ నాయకులు షేక్ హమీద్, టి బాబు, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు షేక్ జమాల్, జర్నలిస్టులు ఎండి బహదూర్, కే సురేందర్‌రెడ్డి, సీతారాములు, ఎం అప్పిరెడ్డి, పైడిపల్లి జగన్, షేక్ షఫీ, షరాబు మణికంఠ, వెంకటరెడ్డి ఆశీర్వదించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తాకిటి శ్రీనివాస్ రెడ్డి కుమారుని వివాహానికి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బిఆర్ఎస్ నాయకులు అల్లాడి రఘునాథ రావు, జగిరి రమేష్ గౌడ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఓదెల మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుడి బర్త్‌డే హల్చల్

### - ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి
### - ఎన్ఎస్‌యుఐ డిమాండ్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని ఓదెల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు విద్యను బోధించి మంచి మార్గంలో నడవాలని చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా విద్యాలయాల్లో బర్త్డేల పేరుతో ఇలా హల్చల్ చేస్తుంటే వీటిని చూసి విద్యార్థులు ఏం నేర్చుకుంటారు. ఓదెల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఆదర్శంగా నిలబడాల్సిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు వెంకట స్వామి పాఠశాల సమయంలో విద్యార్థుల బోధనకు ఆటంకం కలిగే విధంగా తన జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించి హల్చల్ చేశారు. తన జన్మదిన వేడుకలను గొప్పగా చాటుకునే విధంగా పాఠశాల క్రమశిక్షణకు భంగం కలిగించే విధంగా వేడుకలు విద్యార్థులు కేరింతలు కేకల మధ్య ఇంగ్లీష్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలను నిర్వహించి హల్చల్ చేశారు. ఆదివారం ప్రచురితమైన వార్త పేపర్‌లో మోడల్ స్కూల్‌లో బర్త్ హల్చల్ వేడుకల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రమేష్ కాదని, బర్త్ వేడుకలు చేసుకున్నది ఉపాధ్యాయుడు వెంకటస్వామి అని, ఆ వేడుకల్లో రమేష్ పేరు తప్పుగా ప్రచురించడం జరిగిందని దీనిని పాఠకులు గమనించాలని, బర్త్ వేడుకల్లో హల్చల్ చేసిన ఉపాధ్యాయుడు వెంకటస్వామి పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు మార్క సతీష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా మలన్న స్వామి బోనాలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు బోనాలు నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్ళ మధ్య గ్రామంలో ఊరేగింపుగా వెళ్ళి...మల్లికార్జునస్వామి ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు, గ్రామప్రజలు సంఖ్యలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శేఖర్, ఉపసర్పంచ్ రాజారాం భూమేశ్వర్, ఎంపిటిసిల లక్ష్మీగంగాధర్, గ్రామ కమిటీ , ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో సత్తా చాటిన జిల్లా విద్యార్థిని

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో జిల్లా విద్యార్థిని సత్తా చాటింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు విద్యా శాఖాధికారి డి. మాధవి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రంగాపూర్ నాట్కో ఉన్నత పాఠశాల వేదికగా గత మూడు రోజులుగా నిర్వహించి 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల సమర్పణ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. గోదావరిఖని బాలికల ఉన్నత పాఠశాల 9వ తరగతి కి చెందిన అఫ్సియానా సుల్తానా ఓవర్ కమింగ్ ఆఫ్ ఫైడా డిసాస్టర్ ఆఫ్ ఈటింగ్ స్లేట్ పెన్సిల్స్ పై రూపొందించిన ప్రాజెక్ట్ విశేషంగా ఆకట్టుకున్నది. ఈ ప్రాజెక్ట్ వచ్చే నెలలో జరిగే జాతీయ పోటలతోపాటుగా జనవరి మొదటి వారంలో నాగపూర్‌లో ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రారంభమయ్యే ప్రతిష్టాత్మక ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక కావడం విశేషమని డిఎస్ఓ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలో ఆదివారం పలు వివాహ కార్యక్రమాలకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, ఎంపిపి మమత ప్రసాద్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల శ్రీ మల్లన్న ఆలయంలో ధర్నా.....!

### - వినతి పత్రం అందజేసిన మత్స్య కార్మికులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో చైర్మన్ కార్యాలయం ముందు మత్స్య కార్మికులు ధర్నా నిర్వహించి ఆలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.... ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం పురాతనమైనది దేవాలయం పక్కన రెండు మల్లన్న పేరుతో చెరువులు ఉన్నాయి పూర్వం మా తాతలు, తల్లిదండ్రుల నుండి చేపలు పెంపు చేసి అమ్ముకుని జీవనోపాధి గడుపుకునేవాళ్ళమూ ప్రస్తుత ఆలయ పాలకవర్గం రెండు చెరువులకు గండ్లు పెట్టి మా జీవనోపాధి దెబ్బతీసే విధంగా చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్య కార్మికులు కొరకు చెరువులలో చేప పిల్ల పెంపకం కోసం ఉచిత చేప పిల్లలు ఇచ్చారు. చేప పిల్లలు మల్లన్న కుంటలో వేశారు. ఎలాంటి అనుమతి లేకుండా చెరువులకు, కుంటలకు గండు పెడితే ఊరుకునేది లేదని, మా జీవనోపాధిని దెబ్బతిస్తే తెలంగాణ వ్యాప్తంగా మత్స్య కార్మికులకు ఏకమై ఉద్యమం చేస్తామన్నారు. మత్స్య కార్మిక సంఘం నాయకులు మంద రాజయ్య, మంద కుమారస్వామి, పందెన నర్సింగం, పిట్టల నర్సింగ్, మంద కొమురయ్య, తూడి మధునయ్య, తూడి సమ్మయ్య, పిట్టల రవి, పిట్టల రామచంద్రం, పెండెం లక్ష్మణ్, కుక్కల కృష్ణ, దాసరి కృష్ణస్వామి, పెండెం రాములు, సమ్మయ్య, పసెట్ల సతీష్, రమాకాంత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలం లోని వెంపేట గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఈనెల 9న జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మగ్గిడి రేవంత్ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే...మెట్‌పల్లి పట్టణంలో వీల్‌టెక్ షాపులో పనిచేస్తున్న ముత్యంపేట గ్రామానికి చెందిన మగ్గిడి రేవంత్ పని ముగించుకుని ముత్యంపేటకు బైక్‌పై వెళ్తున్న క్రమంలో వెంపేటలోని ఆలయం సమీపంలో లారీ ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం కాగా చికిత్స నిమిత్తం నిజామాబాద్ మనోరమ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి సమయంలో మృతి చెందాడు. మృతుని తల్లి మగ్గిడి అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ కె.లక్ష్మీనారాయణ తెలిపారు. కాగా నిందితుడైన లారీ డ్రైవర్ సమాచారంను సిసి పుటేజ్ ద్వారా గుర్తించినట్లు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం బలవంతపూర్ గ్రామంలో బొద్దున లక్ష్మీనారాయణ కుమార్తె సుప్రియ - రాజమహేందర్ వివాహానికి ఆదివారం రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జి. రాజేశం గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ చైర్మన్ దేశాయి, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలో జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, సంపెల్లి సంపత్ రావు, శీలం శ్రీనివాస్, అప్పల రవీందర్, ఎండి. నసీరోద్దీన్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిపో ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే జ్యోతక్క

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని బస్‌డిపో ఎదురుగా స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్కతో పాటు ఆమె తనయుడు సుప్రీంకోర్టు న్యాయ వాది, కాంగ్రెస్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. గతంలో లారీ ఢీకొట్టడంతో ధ్వంసమైన రాజీవ్‌గాంధీ విగ్రహంను స్థానిక రైతు మిత్ర(కాంగ్రెస్) సంఘం, డ్రైవర్స్ యూనియన్, హమాలీ సంఘం ఆధ్వర్యంలో యాధావిధిగా ఆదే స్థానంలో ప్రతిష్ఠించి పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు జ్యోతక్క మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తాను ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో బస్‌డిపో ఎదురుగా ఏర్పాటు చేయడం జరిగిందని, తిరిగి ఆదే స్థానంలో మళ్ళీ తన చేతులతో ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కొమొరెడ్డి రాములు ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో దళిత సంఘాలు,యూనియన్లు ఏర్పాటు చేసి వారి రాజకీయ ఎదుగదలకు తోడ్పాటు అందించారాన్నారు. అనంతరం రైతు మిత్ర సంఘం అధ్యక్షుడు పొట్ట రాజేశ్వర్, యూనియన్ అధ్యక్షుడు సామిరెడ్డి రవి, తిరుపతి, హమలి సంఘం అధ్యక్షుడు సామిరెడ్డి ఆరజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ గోరుమంతుల మారుతిలను శాలువ, పూలమాలలతో మాజీ ఎమ్మెల్యే జ్యోతక్క, ఆమె తనయుడు కరంచంద్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీరటి రవీందర్, చిట్టెల భూమయ్య, సామిరెడ్డి ప్రదీప్, పొట్ట ప్రేమ్, బర్ల వంశీ, బర్ల అర్జున్, బత్తుల దీక్షిత్, పెంట ప్రణయ్, ఎర్రోల్ల హన్మండ్లు యాదవ్, యమ రాజయ్య, అల్లూరి లింగారెడ్డి, కట్కం గంగారెడ్డి, దేవతి గంగాధర్, న్యాయవాది సురభి అశోక్, వెంకటేష్, కృష్ణ, హరికుమార్, రాజేశ్వర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్లకు రాజకీయ రంగులు

**- అనుమతులు లేకుంటే ముడుపులు ఇస్తే చాలు**

**- రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు రాజకీయ నేతల ఒత్తిళ్లు**

**- అధికారుల నిర్లక్ష్యానికి కారణమేమిటో?**

*కురవి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

కొంతమంది మండల కేంద్రంతో పాటు గ్రామాలలో రైతుల నుండి వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలతో ప్రభుత్వానికి రుసుములు చెల్లించి భూములను రియల్ ఎస్టేట్ పేరుతో ప్లాట్లుగా చేసి విక్రయాలు జరుపుతున్నారు. అయితే గత కొంతకాలం క్రితం ఓ పార్టీకి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులను వివిధ కారణాల పేర్లు చెప్పి అధిక మొత్తంలో వారి నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఇప్పటికే మండలంలో చర్చించుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన మరో ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యులతో కలిసి మళ్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వ్యక్తుల నుండి గత కొన్ని రోజుల క్రితం కొంత నగదు ఇవ్వాలని కోరగా అందుకు నిరాకరించడంతో పంట భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా మండలంలోని కురవి, కందికొండ, చింతపల్లి, బలపాలతో పాటు మిగతా గ్రామాలలో ఇతర ప్రాంతాల నుండి వచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల దగ్గర నుండి ఎకరాల కొద్దీ భూములు కొనుగోలు చేసుకొని ఆ భూములలో ప్లాట్లు చేశారు. దీంతో ఆ వ్యాపారస్తులకు కూడా ఆ భూములతో మూడు పువ్వులు ఆరు కాయలులాగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజుల నుండి ఇంత జరుగుతున్నప్పటికి మొదట్లోనే ఇలాంటి వెంచర్లపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదనే దానిపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడెందుకు వేసిన వెంచర్లకు అనుమతులు లేవని కొందరు ఫిర్యాదులు ఎందుకు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది వ్యక్తులకు నగదు రూపంలో ఇచ్చిన ముడుపులు ఇప్పుడు మాకు కూడా ఇవ్వాలని డిమాండు పెరుగుతుండడంతో ఆ పార్టీలో ఉన్న నాయకుల మధ్య ఉన్న బేధాబి ప్రాయాలే ఇందుకు కారణమా? లేక మరేదైనా కారణం ఉందా? అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికి అరికట్టాల్సి న అధికారులే చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## పేరుకే మినరల్ అంతా కలుషితమే

**- అనుమతి లేకుండా నడుపుతున్న వాటర్ ప్లాంట్లు**

**- ప్రజల జీవితాలతో చెలగాటం**

**- ధనార్జనయే ధ్యేయంగా వాటర్ ప్లాంట్ల యజమానులు**

**- చోద్యం చూస్తున్న అధికారులు**

*మరిపెడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

ఎవ్వరికేమైనా గాని మనం బాగుంటే చాలు. వ్యాపారం బాగా రాణిస్తే చాలనే ధోరణితో వాటర్ ప్లాంట్ల వ్యాపారులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నారు. ప్రజారోగ్యంపై పట్టింపే లేదు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ధనార్జనయే ధ్యేయంగా చేసుకొని ప్రజల ఆరోగ్యంతోనే వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైనా మినరల్ వాటర్ ఇప్పుడు పల్లెలతో పాటు గ్రామీణ తండాలను సైతం పాకింది. వాటర్ ప్లాంటు యజమానులకు అధికారుల అండ ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా చెలామణి అవుతున్నారు. వారి వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారిందనడంలో సందేహం లేదు. అధికారులు కాసులకు అలవాటు పడి వాటర్ ప్లాంట్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. అదే అదునుగా భావించిన ప్లాంటు నిర్వాహకులు నిబంధనలు గాలికి వదిలేసి నీటిని శుభ్రపరచడం వడపోతలతో సాంకేతికతలకు తిలోదకాలు ఇస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. డబ్బుకే దాసోహం అవుతున్న ఈ రోజుల్లో పెట్టుబడికి 20 రెట్లు రెట్టింపు వచ్చే వ్యాపారాలకే మొగ్గు చూపుతూ ఎలాంటి అనుమతి లేకుండా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్లపై పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు అనుగుణంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## రెండు ప్రభుత్వాలు ప్రజలకు, రైతాంగానికి చేసిందేమి లేదు

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్**

*మహబూబాబాద్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

కేంద్రంలోని రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ఆర్ఎస్ఎస్ ఆదేశాలను పాటిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని టీఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారిన ప్రభుత్వాలు ప్రజలకు, రైతాంగం, కార్మిక వర్గానికి ఎలాంటి మేలు చేయలేదని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్‌తో కలిసి జిల్లా అధ్యక్షులు పార్వత కోటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కరోనా కాలంలో అసంఘటిత వలస కార్మికులు సామాన్య, మధ్యతరగతి, పేదలు, కష్టజీవులను ఏమాత్రం ఆదుకోకుండా, వలస కార్మికుల పరిస్థితి కడు దయనీయంగా మారిందని పేర్కొన్నారు. భోజన సౌకర్యాలు లేక వారి ప్రాంతాలకు వెళ్లడానికి రవాణా సౌకర్యాలు కల్పించలేదని, బడా కార్పోరేట్ పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీల పన్ను ఎగవేత చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎండి జబ్బార్, బబ్బూరి వెంకన్న, సయ్యద్ నిజాముద్దీన్, టి. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను కొనసాగించాలి

**- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహిళా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత**

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

ఆరు నుండి ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను కొనసాగించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహిళా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాగా సునీత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను ఎప్పటిలాగానే కొనసాగించాలని కేంద్రప్రభుత్వం 6 నుండి 8వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తున్న కొద్దిపాటి సాయం ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలన నిలిపివేస్తూ కేవలం 9, 10 చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఇస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్. నాగరాణి, జిల్లా కార్యదర్శి జె. యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సోలం నర్సయ్య, వాసం నాగేశ్వరరావు, కడారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడితో అయ్యప్ప దర్శనానికి వెళ్లిన అయ్యప్పలు

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



గత కొన్ని సంవత్సరాల నుండి కొంతమంది భక్తులు అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు కఠిన నియమాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి సుమారు 100 మంది అయ్యప్పలు ఇరుముడి కట్టుకొని శబరిమలైకి బయలు దేరారు. ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు, ఇరుముడి కట్టి సాగనంపారు. ఇరుముడి కట్టుకున్న వారిలో గురు స్వాములు ఎడ్ల రమేష్, మహిపాల్ రెడ్డి, గుండ మధుకర్, చుక్కల మధు, స్వామి, కన్నెస్వామి కుషల్, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులు

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

భారతీయ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును ఈ నెల 15న వివిధ పాఠశాలలో మధ్యాహ్నం 1 గంట నుండి నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈనెల 19న మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులను నిర్వహించడం జరుగుతుందని టిఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు మచ్చ సోమయ్య, ప్రధాన కార్యదర్శి తాడూరు మాధవాచారి, కోశాధికారి రామసహాయం శ్రీధర్ రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## కాంగ్రేస్ పార్టి ఎల్లవేళలా అండగా నిలుస్తుంది

*గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:*

ఆర్థికంగా ఆపదలో ఉన్న కాంగ్రేస్‌పార్టి కుటుంబాలకు పార్టి అన్నివిధాల ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, మనోధైర్యంగా ఉండాలని ఇల్లందు నియోజకవర్గ మహిళానాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. మండల పరిధిలోని పుల్లూరు పంచాయితీ సర్వన్ తండా, సీతంపేట గ్రామాలకు చెందిన పార్టి నాయకులు భూక్య వెంకట్రాంనాయక్, ఎర్రనాగుల బాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి సొంతనివాసాలలో కుటుంబాలను ఆదివారం పార్టినాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 50కేజీల బియ్యం, ఆర్థిక సహాయంం అందించి పార్టి అన్ని విధాల కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తు ఆర్థికచేయూత అందిస్తుందని, మనోధైర్యంగా ఉండాలని తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు బాణోత్ వీర్యా, అజ్మీర బాబురావు, భూక్య వీరు, తదితరులున్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ట్రాక్టర్ ప్రమాదంలో మరణించగా,కొద్ది రోజులలోనే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఏలేటి చుక్కరెడ్డి మరణించాడు.అనారోగ్యంతో అంకం లక్ష్మి,రోడ్డు ప్రమాదంలో మరణించిన శ్రీపాతుల నారాయణ కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి శంకరయ్య,జెడ్పిటిసి జలేంధర్,వైస్ ఎంపిపి సత్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మండ్లు,చందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు,సర్పంచ్ శంకరయ్య,ఎంపిటిసి మధుకర్‌రెడ్డి,ఉప సర్పంచ్ అంజయ్య,టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతిగౌడ్,అశోక్‌రావు,జలేంధర్‌రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ లింగారెడ్డి,వైస్ చైర్మన్ గంగాధర్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్,పట్టణ అధ్యక్షులు జలేంధర్,టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాంచందర్‌రెడ్డి,టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా సర్కారు వైద్యం

మొదటిపేజీ తరువాయి...



తెలంగాణ వైద్య విదాన పరిషత్ పరిధిలోని జిల్లా ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ కేంద్రం, సుల్తానాబాద్, మంథని ఆరోగ్య కేంద్రాలలో గణనీయమైన పురోగతి కనిపిస్తుంది. ఈ ఏడాది మే 3న వైద్య ఆరోగ్య శాఖ మంత్రిచే మాతా, శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభించుకున్న తరువాత ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. హైరిస్క్ కేసులను సైతం కరీంనగర్ ఆసుపత్రికి తరలించకుండా పెద్దపల్లిలోనే మెరుగైన వైద్య చికిత్సను అందిస్తున్నారు. టివివిపి ఆసుపత్రులలో గణాంకాలు పరిశీలిస్తే పెద్దపల్లి ఆసుపత్రిలో ఆగస్టు నెలలో 140 ప్రసవాలు, సెప్టెంబర్ నెలలో 180 ప్రసవాలు, అక్టోబర్ నెలలో అత్యధికంగా 244 ప్రసవాలు, నవంబర్ నెలలో 215 ప్రసవాలు జరిగాయి. గతంలో నెలకు కేవలం 100 నుంచి 120 మాత్రమే జరిగే ప్రసవాలు గతనాలుగు మాసాలుగా సరాసరి 200కు పైగా నమోదు కావడం జరిగింది. సుల్తానాబాద్ 30 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తృతంగా అందించంతోపాటుగా, ప్రత్యేకంగా గైనకాలజిస్ట్, అనస్థీషియా, పెడిట్రిషియన్ వైద్యులను నియమించి గతంలో నెలకు జరిగే 15 ప్రసవాల సంఖ్యను 40కు పెండచం జరిగింది. మంథని ఎసిహెచ్‌ను సన్నద్ధం చేసి నెలకు 40 ప్రసవాలు నిర్వహించడం జరుగుతుంది. పెద్దపల్లి ఆసుపత్రిలో ఆర్థికంగా భరించే వారి కోసం ప్రత్యేకంగా పేమెంట్ గదులు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా వచ్చే ఆదాయం ఆసుపత్రి అభివృద్ధికి వనియోగిస్తున్నామని, త్వరలో ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు చర్యలు చేపట్టామని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులలో డబ్బులు వృథా చేసుకోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని డిసిహెచ్‌ఎస్ డాక్టర్ కె.శ్రీధర్ తెలిపారు.

# ఎటు తేలని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య

**- పోలీసు అధికారి ముందు కూడా సరికిరాని సబ్ కాంట్రాక్టర్లు**

**- చేతులెత్తేయనున్న మరో ప్రముఖ నేత - ఆందోళనకు సిద్ధమవుతున్న బాధితులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికిల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల నియామకం కోసం జరిగిన భారీ కుంభకోణంలో జాబ్ మాఫియాగా వ్యవహరించిన సబ్ కాంట్రాక్టర్లు ఏకం కావడం లేదని తెలుస్తుంది. బాధిత కార్మికుల నుంచి అక్రమంగా వసూలు చేసిన డబ్బులు వాపస్ ఇస్తామన్న సబ్ కాంట్రాక్టర్లు ఇద్దరు మధ్య సయోధ్య లేదని, డబ్బులు ఇవ్వడానికి ఒకరు ఇస్తామంటే మరొకరు తిరకాసు పెట్టడం నిత్యం జరుగుతుంది. ఇందులో అన్ని బాధ్యతలు తీసుకున్న ప్రజాప్రతినిధి పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. విసిగిపోయిన బాధితులు ఆందోళన కార్యక్రమాలు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు అందరూ ఐక్యమై వంటా వార్పు లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విషయం పోలీసు అధికారులకు పొక్కడంతో ఐక్య నాయకులను ఇక్కడి పోలీసు అధికారి పిలిపించి మాట్లాడినట్లు సమాచారం. ఇందులో బాధితుల నాయకులు సక్యంగా లేనట్లు ఆ పోలీసు అధికారి గమనించారు. ఇద్దరు నాయకులలో ఇద్దరు ఒక మాటపై లేరు. డబ్బులు వాపసు చెల్లించే విషయంలో ఇద్దరి మధ్య తేడా పెద్ద మొత్తంలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ నెలాఖరులోగా బాధితులకు డబ్బులు వాపస్ ఇవ్వకుంటే తాను కూడా ఆ కమిటీ నుంచి వైదొలుగుతానని ఆయన బహిరంగంగా ప్రకటిస్తున్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలోని నిరుద్యోగుల నుంచి ఒక్కొక్కరి నుంచి లక్షల రూపాయల చొప్పన కోట్ల రూపాయలు భారీగా వసూలు చేసినట్లు ఇక్కడ భారీ ప్రచారం జరుగుతుంది. ఈ సబ్ కాంట్రాక్టర్లు వసూలు చేసిన సందర్భంలో ఈ ఆర్ఎఫ్‌సిఎల్‌లో పర్మినెంట్ ఉద్యోగాలని మాయ మాటలు చెప్పి అమాయక నిరుద్యోగులను మోసం చేశారని బాధితులు చెబుతున్నారు. లక్షల రూపాయలు తీసుకున్న వారిని కేవలం ఒక ఏడాది కాలం గడిచాక మరో కాంట్రాక్టర్‌కు ఈ ఫ్యాక్టరీ రావడం నూతనంగా వచ్చిన కాంట్రాక్టర్ ఆయనకు సంబంధించిన కార్మికులను తెచ్చారు. వీరి గేట్ పాసులు తీసుకొని నూతన గేట్ పాసులు ఇవ్వకుండా ఆ కాంట్రాక్టర్ మనుషులకు మాత్రమే పనులు కల్పించడం జరిగింది. దరిమిలా బాధిత కార్మికులు సబ్ కాంట్రాక్టర్లు,




సైలెంట్ పైరవీకారుల వద్దకు వెళ్లి వారిని నిలదీశారు. ఇందులో ఒక కార్పొరేటర్ తాను చేసిన పైరవీకి సంబంధించిన 28 మంది బాధితుల డబ్బులు తానే చెల్లిస్తానని ప్రకటించారు. ఇప్పుడు ఆయన చెల్లించిన డబ్బులు తిరిగి లెక్కల్లోకి తీస్తున్నారని వివాదాస్పద మాటలు చెప్పడం కూడా డబ్బుల లెక్క కలవడం లేదు. గత్యంతరం లేని పరిస్థితులలో తమ వద్ద తీసుకున్న డబ్బులు వాపస్ చెల్లించడానికి ఒప్పుకుని ఇక వారిని నెలల తరబడి తిప్పిడం పని లేక అప్పుల పాలైన బాధితులు తీవ్రమైన మానసిక ఆవేదన చెంది కొంత మంది యువకులు ఆత్మహత్యలు పాల్పడ్డ ఉధంతాలు కూడా ఉన్నాయి. ఈ ఆందోళనలో ఒక కార్మికుడు సైతం మృతి చెందడం పెద్ద చర్చ జరిగింది. అప్పటికే ఈ జాబ్స్ మాఫియా రాకెట్ స్థానిక ప్రజాప్రతినిధి సహకారం ఉందని ఆయనకు వారితో చీకటి ఒప్పందాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్న కారణంగా ఎమ్మెల్యే బాధితులకు డబ్బులు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఆ నేపథ్యంలో ఒక ఐక్య వేదిక కూడా ప్రకటించారు. ఆ ఐక్య వేదిక కూడా నియమించి దాదాపు అయిదు నెలలు కావస్తుంది. అక్టోబర్ నెలలో బాధితులకు డబ్బులు వాపస్ చెల్లించాలని నిర్ణయించారు. కాని నవంబర్, డిసెంబర్‌లలో కూడా బాధితులకు డబ్బులు ఇవ్వకపోడంతో బాధితులు తీవ్రమైన మానసిక ఆందోళన చెందుతున్నారు.



## సెస్ డైరెక్టర్ ఎన్నికలపై చాయ్ పే చర్చా

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** సెస్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడి నామినేషన్ దాఖలు చేసే సమయం దగ్గరపడుతున్నా కొద్ది మండలంలో వాడీవేడీగా ఛాయ్ పే చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఓవైపు సెస్ ఎన్నికలలో కేటాయించిన రిజర్వేషన్ల అమలు తీరుపై విలాసాగర్ వాసి కోర్టు తలుపు తట్టగా సోమవారం విచారణకు రానున్న విషయం పాఠకులకు తెలిసిందే. నామినేషన్ దాఖలు చేయడానికి ఒక్కరోజు ముందు కోర్టులో కేసు విచారణకు రానున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రేమచా టీ పాయింట్‌లో పార్టీలకతీతంగా వివిధ పార్టీలలో పలు హోదాల్లో ఉన్న యువ నాయకులు ఛాయ్ పే చర్చ వేయటం ఓటరులకు ఆసక్తిని కలిగించింది. వారు కలిసిన కలయిక కాకతాళీయమే అయినా మండలంలోని ముఖ్య యువ నాయకులు ఒకచోట చేరడం ఈ ఎన్నికల వేళ మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

## పోరాడి ఓడిన కాంట్రాక్టు కార్మికుడు

# భాదవేణి పర్శరాములుగౌడ్

**- టిఆర్ఎస్ బిఆర్ఎస్ అయ్యింది కానీ కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యూలర్ కాలేదు : తోట ధర్మేందర్**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పోతుగల్ గ్రామానికి చెందిన బాదవేణి పర్శరాములుగౌడ్ కాంట్రాక్టు కార్మికుడిగా మోర్రాయిపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు గత ముప్పై సంవత్సరాలుగా సేవలందిస్తూ శనివారం రోజున మరణించడం బాధాకరమని తోటి కాంట్రాక్టు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

**పోరాడి ఓడిన కార్మికుడు..:** ఈ సంఘటనపై బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలర్ చేస్తానని కేసీఆర్ హామీ ఇవ్వడంతో కార్మికులు ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. తెలంగాణా వచ్చాక కూడా కాంట్రాక్ట కార్మికుల కుటుంబాలకు న్యాయం జరుగక పోవడం బాధాకరమని ఉదో ్యగాన్ని రెగ్యూలర్ చేసుకోవడానికి పర్శరాములు పోరాడి చివరికి ఓడిపోయాడని టిఆర్ఎస్ మాత్రం బీఆర్ఎస్ అయింది కానీ కాంట్రాక్టు కార్మికులు రెగ్యూలర్ కాలేదని అన్నారు.

**వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: పెద్దిగారి శ్రీనివాస్**

కాంట్రాక్ట్ కారి ్మకుడిగా సేవలందిస్తూ మృతిచెందిన పర్షరాములుగౌడ్ ఉద్యోగం రెగ్యూలర్ అయివుంటే తన కుటుంబానికి ఎలాంటి లాభం చేకూరేదో ఆవిధంగా అవే నిబంధనలు అమలు చేసి పర్షరాములు కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దిగారి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో పలు వేదికలపై కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యూలర్ చేస్తామని పదేపదే పలుమార్లు చెప్పారని టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరిచారని తెలంగాణ వచ్చి ఎనిమిదేళ్లు గడిచిపోతున్నా ఇప్పటివరకు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యూలర్ చేయకపోవడం భాదాకరమని ఇలాంటి కార్మికులు ఎందరో పోరాడి ఓడిపోతున్నారని వెంటనే పర్షరాములుగౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ పర్షరాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పెద్దిగారి శ్రీనివాస్ అన్నారు.

## రెండవ రోజు కొనసాగిన

# సిఐటియు జిల్లా మహాసభలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని టివి గార్డెన్స్‌లో పెద్దపల్లి జిల్లా సిఐటియు 3వ మహాసభలు రెండవ రోజు ఆదివారం కొనసాగాయి. ఈ సందర్భంగా ముందుగా మహాసభ చేపట్టి, అనంతరం ప్రతినిధుల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడారు. దేశంలో పెట్టుబడిదారులను పెంచుతూ సామాన్యుడి ఆకలి చావుకు మోడీ ప్రభుత్వం కారణమవుతుందని అన్నారు. కార్మిక వర్గంను సంఘటితం చేయడంలో సిఐటియు కీలక పాత్ర పోషిస్తుందని, కార్మిక వర్గ పోరాటాలే కాకుండా, సామాజిక, రాజకీయ పోరాటాల్లోనూ సిఐటియు పాల్గొంటూ చైతన్య పరుస్తుందని అన్నారు. ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా సిఐటియు జెండాను మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు బిక్షపతి ఆవిష్కరించగా, కార్మిక నాయకుడు కోటి వీరయ్యతోపాటు అమరులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సీనియర్ నాయకులు యాకయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నాంసాని శంకర్, కార్యదర్శి లక్ష్మారెడ్డి, ఐలు కార్యదర్శి శైలజ, ఐద్వా కార్యదర్శి మహేశ్వరీ, జిల్లా ఆఫీస్ బేరర్స్ రామాచారి, జ్యోతి, కొమురయ్య, బత్తిని సంతోష్, అంజయ్య, నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

